# ప్రజాశక్తి

బుధవారం 11 జనవరి 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు


# విజృంభిస్తున్న చలి పులి

- గణనీయంగా తగ్గిన ఉష్ణోగ్రతలు
- వెంటాడుతున్న ఆరోగ్య సమస్యలు

గుంటూరు నగరంలో మంచు ప్రభావంతో మూసుకుపోయిన రహదారి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాలో కొన్ని రోజులుగా చలి తీవ్రత పెరిగి వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. చలి తీవ్రత వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రధానంగా జలుబు, దగ్గు, అలర్జి ప్రభావం ఎక్కువగా వస్తున్నట్టు వైద్యులు తెలిపారు. అలర్జితో బాధపడే వారిలో నిరంతరం కనిష్ట స్థాయిలో వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) ప్రేరేపితం ఉంటోంది. అలర్జీ వల్ల రోగనిరోధక శక్తి కూడా కొంత తగ్గుతుంది. చల్లగాలి వల్ల గొంతు వాపు సమస్య ఎక్కువగా వస్తుంది. గొంతులో ఇన్‌ఫెక్షన్ రావడం వల్ల ఇందుకోసం ఖరీదైన యాంటిబయోటిక్స్ వినియోగించాల్సి వస్తోంది. శరీరంలో వాపు ప్రక్రియ ఒక పరిమితిని మించితే దగ్గు, ఆయాసం, ముక్కు కారడం వంటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. కొంత మందికి వైరల్ జ్వరాలు వస్తున్నాయి.

చలిగాలి, పొగ మంచు, వాయుకాలుష్యం సమస్యలతో ఆస్తమా సమస్యలు కూడా వస్తున్నాయని ప్రముఖ వైద్యులు ఎం.శ్రీనివాసరావు తెలిపారు. రాత్రి 7 గంటల నుంచి చల్లటి వాతావరణం ఏర్పడుతోంది. కొన్ని ప్రాంతాల్లో మంచుచుక్కలు పడుతున్నాయి. తెల్లవారుజామున మంచు వర్షంలా కురుస్తోంది. రాత్రి 7 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు మంచు ప్రభావంతో ప్రజలు బయటకు రాలేకపోతున్నారు. పగటి సమయంలోనూ చలి వాతవారణం వల్ల ఫ్యాన్, ఎసిలో గణనీయంగా తగ్గింది. దీంతో విద్యుత్ వినియోగం తగ్గిందని చెబుతున్నారు. రాత్రి వేళ చలి ఉన్నా పగటి సమయంలో కూడా చల్లటి వాతావరణంతో ప్రజలు సేద తీరుతున్నారు. రెండు జిల్లాలపరిధిలో ఎసిల వినియోగం గణనీయంగా తగ్గించారు. ఉదయం 8 గంటల ప్రాంతంలో సూర్యుడు కన్పించినా పగటి సమయం అంతా ఎండ తీవ్రత పెద్దగా ఉండటం లేదు. ఎండ తీవ్రత పెద్దగా ఉండటం లేదు. జాతీయ, రాష్ట్ర రహదారుల్లో ఉదయం 8 గంటల వరకు మంచు వల్ల రహదారులు కనిపించక వాహనాల డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారు.

పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు చలిలో ఉదయం ఎనిమిది గంటల కల్లా బయటకు వెళ్లాల్సి వస్తుండటంతో చలి తీవ్రతతో చిన్నారులకు పలు రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. మంచువల్ల క్రీడాప్రాంగణాల్లో వాకర్స్ సంఖ్య తగ్గుతోంది. ప్రధానంగా వృద్ధులు ఉదయం 9 గంటల వరకు బయటకు రాలేకపోతున్నారు. ఉదయాన్నే పొలాలకు వెళ్లే వ్యవసాయ కార్మికులు, ఉద్యోగాలకు వెళ్లే వారు మంచులోనే పలు జాగ్రత్తలతో వెళ్తున్నారు.

మంచులో తిరిగిన వారికి నుమోనియా రోగులకు, పిల్లలకు ఆస్మా సమస్య తీవ్రత పెరుగుతోంది.పగటి సమయంలో కూడా ఉష్ణోగ్రతలు 20 డిగ్రీలుగా

▶ 2లో

పెదకాకానిలో సిఐటియు జెండా ఆవిష్కరణలో కార్మికులు, నాయకులు

5 లో

## విస్తృతంగా సిఐటియు జెండావిష్కరణలు

పలు చోట్ల జిఒ 1 ప్రతులు దహనం

## విశ్రాంత ఉపాధ్యాయులు సంఘటితం కావాలి

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

విశ్రాంత ఉపాధ్యాయులూ ఉద్యమాలకు సిద్ధం కావాల్సిన తరుణం ఆసన్నమైందని, సంఘటిత శక్తితో సంఘాలను బలోపేతం చేసుకోవాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. ఉద్యమాలకు విరామమే కాని, విశ్రాంతి లేదని అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం ఆవిర్భావం సందర్భంగా స్థానిక జెడ్పీ సమావేశ మందిరంలో మంగళశారం నిర్వహించిన 'విశ్రాంత ఉపాధ్యాయుల

కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న లక్ష్మణరావు, ఎఎస్ రామకృష్ణ తదితరులు

▶ 2లో

## డిఎంహెచ్ఒ సుమయాఖాన్ ప్రభుత్వానికి సరెండర్

జిల్లా ఇన్‌ఛార్జి వైద్యాధికారిగా డిసిహెచ్ఎస్ హనుమంతరావు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ సుమయాఖాన్‌ను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ప్రభుత్వానికి సరెండర్ చేశారు. కొత్త వారిని నియమించే వరకూ జిల్లా హాస్పిటల్స్ సర్వీసెస్ కో-ఆర్డినేటర్ హనుమంతరావును ఇన్‌ఛార్జి డిఎంఅండ్‌హెచ్‌గా నియమించారు. కోవిడ్ సమయంలో రోగులకు భోజనాలు సరఫరాకు సంబంధించి దాచేపల్లిలోని డైట్ కాంట్రాక్టర్‌కు నిధులు విడుదల కాకపోవటంతో కోర్టును ఆశ్రయించారు. ఈ అంశం ఆధారంగా డిఎంఅండ్‌హెచ్‌ను ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ కలెక్టర్ ఉత్వర్వులిచ్చారు. ఇదిలా ఉండగా డిఎంఅండ్‌హెచ్ఒ పనితీరుపై కలెక్టర్ మొదటి నుండి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. శాఖకు సంబంధించిన సమాచారం, వివిధ రకాల నివేదికలు సకాలంలో ఇవ్వకపోవటమే ఆమెను సరెండర్ చేయటానికి కారణమైందనే చర్చ నడుస్తోంది. జులైలో బాధ్యతలు స్వీకరించిన డిఎంఅండ్‌హెచ్ఒ ఆరు నెలలకే సరెండర్ కావటం చర్చనీయాంశమైంది.

## అక్రమ తరలింపు గుట్టు రట్టు

వినుకొండలో పట్టుబడ్డ రేషన్ బియ్యం - పలువురిపై కేసులు

స్వాధీనం చేసుకున్న బియ్యం వద్ద విజిలెన్స్ అధికారులు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలో విజిలెన్స్-ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం మెరుపు దాడులు చేశారు. అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని, వాహనాలు సహా స్వాధీనం చేసకుని పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. విజిలెన్స్ తహశీల్దార్ మల్లికార్జునరావు వివరాల ప్రకారం.. వినుకొండ పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో ఉన్న వెంకటరమణ ట్రేడర్స్ రైస్‌మిల్లు నుండి రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అవుతున్నట్లు సమాచారం అందుకున్న విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం తెల్లవారుజామున తనిఖీలు చేపట్టారు. వినుకొండ మండలం

▶ 2లో

## విద్యార్థుల హాజరు మెరుగుపరుచుకోవాలి

కళాశాల విద్య కమిషనర్ పోలా భాస్కర్

2 లో

మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే శంకరరావు

## అమరావతి - బెల్లంకొండ రోడ్డు నిర్మాణం

- సిఎం జగన్‌తో త్వరలో శంకుస్థాపనకు సన్నాహాలు
- నరసరావుపేట ఎంపి, పెదకూరపాడు ఎమ్మెల్యే వెల్లడి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

అమరావతి - బెల్లంకొండ రోడ్డు నిర్మాణంపై ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రూ.149 కోట్లతో రెండు లైన్ల రహదారి నిర్మాణానికి ప్రభుత్వం అనుమతిచ్చిందని నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చెప్పారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పెదకూరపాడు నియోజకవర్గంలో త్వరలో పర్యటిస్తారని, అమరావతి - బెల్లంకొండ డబుల్ లేన్ రోడ్డుకు శంకుస్థాపన, కష్ణానదిపై మాదిపాడు వద్ద రూ.62

▶ 2లో

## అమరావతి - బెల్లంకొండ రోడ్డు నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు క్రోసూరులో పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభిస్తారని ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం గుంటూరులోని తన కార్యాలయంలో మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాను ఆయా గ్రామాల్లో పర్యటించిన సమయంలో రోడ్డు సమస్య, రైతుల ఇబ్బందులను ప్రజలు తన దృష్టికి తెచ్చారన్నారు. నదీ తీర ప్రాంతం ఎక్కువగా ఉండటం వల్ల ఇసుక లారీల వల్ల రోడ్డు పాడవుతున్నట్లు చెప్పారని, అందుకే తాను ఎంతో శ్రమించి రోడ్డు నిర్మాణానికి అనుమతులు తెచ్చామని అన్నారు. అమరావతి - బెల్లంకొండ రోడ్డు అభివృద్ధి గురించి గత 20 ఏళ్లలో ఎవరూ ఆలోచించలేదని, పెదకూరపాడు నియోజకవర్గంలో ప్రతి మండలానికి లింక్ రోడ్లు తమ హయాంలో నిర్మించామని అన్నారు. గత ప్రభుత్వం రాజధాని అని ప్రగల్భాలు పలికినా కనీసం రాజధాని ప్రాంతాల్లో రోడ్లు కూడా వేయలేదని విమర్శించారు. నియోజకవర్గంలో 90 శాతం రోడ్లు మరమ్మతులు పూర్తయ్యాయని, గత మూడున్నరేళ్లలో రూ.511 కోట్లతో అభివృద్ధి పనులు చేయగా, రూ.1120 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేశామని వివరించారు. ఎంపి శ్రీకృష్ణదేవరాయులు మాట్లాడుతూ నర్సరావుపేట పార్లమెంట్ పరిధిలో సుమారు 250 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు అభివృద్ధి చేస్తున్నామన్నారు. చీరాల-నకరికల్లు మధ్య జాతీయ రహదారి నిర్మాణం వల్ల నర్సరావుపేట వాసులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వరికిశెలపూడి ప్రాజెక్టుకూ త్వరలోనే అనుమతులు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-నరసరావుపేట

రానున్న తెలుగు ప్రజల పెద్ద పండుగ సంక్రాంతి ప్రతి ఒక్కరి ముంగిళ్లలో సుఖ సంతోషాలు నింపాలని రైతులు పాడి పంటలతో సంవృద్ధిగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎంఏఎం ఫార్మసీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం రామ శేషగిరిరావు అన్నారు. మంగళవారం మండలంలోని కేసానుపల్లి గ్రామ పరిధిలో గల ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో భోగి మంటలు, భోగి పళ్ళు, విద్యార్థులకు కబడ్డీ , ముగ్గుల పోటీలు, గాలి పటాలు ఎగురవేయడంతో పాటు పలు సంప్రదాయం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం

ప్రసాదరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

పొన్నూరు టౌన్ రూరల్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మొట్ట మొదటి సమావేశం మంగళవారం దండమూడిలో జాన్ కోర్బాక్ ప్రార్ధన మందిరం జీవన్ కుమార్ చర్చిలో ఫెలోషిప్ సెక్రటరీ సర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య ప్రసంగికులు జ్యోతి రాజు ప్రసంగించారు .ప్రెసిడెంట్ రవీంద్ర గాబ్రియేలు సభను ఉద్దేశించి ప్రసంగించినారు ఈ సమావేశంలో సభ్యులు వైస్ ప్రెసిడెంట్ మణిపాల్ ,సెక్రటరీ సర్వేశ్వరరావు , జాయింట్ సెక్రటరీ మోషే, ట్రెజరరీ డేవిడ్ రాజు,

## విద్యార్థుల హాజరు మెరుగుపరుచుకోవాలి

**కళాశాల విద్య కమిషనర్ పోలా భాస్కర్**

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థుల హాజరు మెరుగు పరుచుకోవాలని కళాశాల విద్యా కమిషనర్ పోలా భాస్కర్ అన్నారు. మంగళవారం స్థానిక జెకెసి కాలేజిలో గుంటూరు, విజయవాడ, నెల్లూరు జిల్లాల ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజిల ప్రిన్సిపాల్ ఐక్యూఎసి కో-ఆర్డినేటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించి ఈ ఏడాది విద్యా సంబంధమైన అంశాలపై ఆయన సమీక్షించారు. విద్యార్థుల హాజరు, ఉత్తీర్ణతపై సమీక్షించి, వాటి మెరుగుదలకు అనుసరించాల్సిన పద్ధతులను వివరించారు. నాక్‌కు వెళ్లని కళాశాలలు నాక్‌కు వెళ్లాలని సూచించారు. నాక్ గుర్తింపు ద్వారా కళాశాలలకు కావాల్సిన అభివృద్ధి, నాణ్యత, నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. కమ్యూనిటీ సర్వీస్, ఇంటర్న్‌షిప్‌లు ఏ విధంగా అమలు

సమావేశంలో మాట్లాడుతున్న పోలా భాస్కర్

చేయాలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల పాలకవర్గం అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ వి.కుప్పుస్వామి, సభ్యులు డాక్టర్ పి.గోపిచంద్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నాగేశ్వరరావు, అసోసియేషన్ సభ్యులు, అధ్యాపకులు పోలా భాస్కర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో జేడీ డాక్టర్ డేవిడ్ కుమారస్వామి, అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ తులసీ మస్తానమ్మ, గుంటూరు ఆర్‌జెడి జ్యోత్స్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయులు సంఘటితం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమం- ప్రభుత్వ బాధ్యత' అంశంపై లక్ష్మణరావు ముఖ్య వక్తగా ప్రసంగించారు. మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ మాట్లాడుతూ పెన్షనర్లు ప్రతి నెలా పెన్షన్ కోసం ట్రెజరీ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ధర్నాలు చేయటం ప్రభుత్వానికి శోభనివ్వదని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు, ఆరోగ్య కార్డులు, తదితర అంశాలపై ప్రభుత్వ పెద్దలు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఖజానా శాఖ డీడీ బి.రాజగోపాల్ మాట్లాడుతూ ఫ్యామిలీ పెన్షనర్లు, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ట్రెజరీ శాఖ ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. టెక్నాలజీని ఉపయోగించి పెన్షనర్లకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. ట్రెజరీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు పి.నాగరాజు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు వయస్సు, లింగ భేదాలు లేకుండా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మాజీ డిఇఒ జి.నరసింహారెడ్డి ప్రసంగించారు. సివిఎస్ మణి అధ్యక్షతన జరిగిన సదస్సును ప్రధాన కార్యదర్శి బి.కాశీవిశ్వేశ్వరరావు నిర్వహించారు. సంఘం నాయకులు కె.సుధాకర్‌రెడ్డి, విద్యాసాగర్, జె.లక్ష్మారెడ్డి, ఎ.సత్యనారాయణరెడ్డి, ఎం.భరతలక్ష్మి, బాలస్వామి, మాధవరావు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ సీనియర్ సివిల్‌జడ్జి గురజాల వారి కోర్టునందు**
**ఇ.పి. 45/2022**

బిట్వీన్:
వీనమళ్ళ సైదారావు ... పిటిషనర్
అండ్
వేముల ప్రతాప్‌రెడ్డి మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్
టు
1. వేముల ప్రతాప్‌రెడ్డి. S/o సామిరెడ్డి 32 సం॥లు R/o హౌస్ నెం. 4-34. రామాపురం గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా. సెల్ నెం: 9176500432.
2. గోళ్ళ రమేష్ రెడ్డి 28 సం॥లు ఆర్/ఒ హౌస్‌నెం. 16-230, రాయచోటి టౌన్ మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా. సెల్: 9686662144.
3. కొత్త కళ్యాణ్, S/o పార్ధసారధి, 27 సం॥లు ఆర్/ఒ హౌస్ నెం. 5-48.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురు, పిడుగురాళ్ళ టౌన్ మండలం, పల్నాడు జిల్లా. సెల్ నెం: 8884697444.
4. పి. రవీంద్ర, హిందు, 30సం॥లు ఆర్/ఒ హౌస్ నెం. 6-405, ఎన్.జి.ఒ కాలనీ, నరసరావుపేట, పల్నాడు జిల్లా. సెల్‌నెం: 9491987844.
5. జల్లి రాజు, హిందు, 32సం॥లు ఆర్/ఒ హౌస్ నెం. 3-214 చెక్‌పోస్టు దగ్గర, ఎన్.టి.ఆర్ విగ్రహం వెనుక, శ్రీలక్ష్మి ఇంటర్‌నెట్. పల్నాడు జిల్లా. సరసరావుపేట. సెల్‌నెం: 9966162002.
6. బోడా అనిల్‌కుమార్ హిందు 33సం॥లు ఆర్/ఒ హౌస్ నెం. 5-426 1ఎ, వనస్థలిపురం, హైదరాబాద్, ఎల్.బి.నగర్, సెల్‌నెం:9177375973.
7. పల్లిపోతుల రమేష్‌బాబు హిందు 33సం॥లు ఆర్/ఒ హౌస్ నెం. 2-564, మేదరమెట్ల, బాపట్ల జిల్లా, అద్దంకి, సెల్‌నెం:9703462236.
8. వీరమళ్ళ రాము S/o. రంగయ్య 32సం॥లు ఆర్/ఒ హౌస్ నెం. 5-40 రామాపురం గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా సెల్ నెం: 9440226553.
9. యర్రపోతుల శివ S/o కృష్ణా హిందు 37 సం॥లు ఆర్/ఒ హౌస్ నెం. 7-83 పోలేపల్లిగ్రామం, మాచర్ల మండలం, పల్నాడు జిల్లా సెల్ నెం: 9908939801.
10. పసుమర్తి వెంకటేశ్వర్లు S/o రామనాధం హిందు 40 సం॥లు ఆర్/ఒ హౌస్ నెం. 1-20. రామాపురం గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా. సెల్ నెం: 9490535235.
11. ఆఫిషియల్ రిసీవర్ , గుంటూరు.

మీ అందరిపై పిటిషనరు పై నంబరు ఐ.పి. దాఖలు చేయగా శ్రీకోర్టు వారు మీకు నోటీసులు నిమిత్తం ప్రకటన చేయుటకు ఆర్డరు వేయగా, ది. 25-01-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు మిరు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గాని శ్రీకోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయని యెడల మీ పరోక్షమందు పై నెంబరు ఐ.పి. తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా తేది. 25-01-2023.

**ఇట్లు**
**చల్లా రామిరెడ్డి,**
**ఎన్.శ్యామలాదేవి**
**పిటిషనర్ తరుపు న్యాయవాది,**
**సెల్ నెం: 9441409796.**

**మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో...**
**Creditor I.P. 51/2022**

Between :
1) సూదులగుంట్ల శ్రీకాంత్
2) కర్రి రామారావు
3) వజ్జా రాజేంద్రప్రసాద్
4) ఉప్పుటూరి అరవిందబాబు
5) సూదులగుంట్ల హనుమంతరావు
6) భవనం సురేష్‌రెడ్డి .... పిటీషనర్స్
మరియు
1) ధూళిపాళ్ళ శ్రీకాంత్
2) ఇండ్లమూరి వీరాంజనేయులు
3) దరువూరి అమర్‌నాథ్ .... రెస్పాండెంట్స్

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనర్స్ క్రెడిటార్ ఐ.పి. దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు సదరు పిటీషన్ షెడ్యూలు ఆస్తులపై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ది. 23-01-2023వ తేదీన ఉ॥10-30లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, మీ అడ్వకేట్ గారి ద్వారా గారి హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినదిగా కోరడమైనది. లేనియెడల సదరు పిటీషన్ మీ పరోక్షమునందు తీర్మానించబడును.

**షెడ్యూలు**

**ఐటమ్ నెం. 1:**పల్నాడు జిల్లా, నరసరావుపేట(మం), ములకలూరు శివారు పెద్దరెడ్డిపాలెం గ్రామ డి.నెం. 236, డి.నెం. 236-1లో య.1.47 సెంట్ల మెట్ట భూమికి హద్దులు. తూర్పు : మక్కెన పద్మారావు మరియు ఇతరుల ఆస్తి హద్దు, దక్షిణం : కందుల బ్రహ్మానందరెడ్డి ఆస్తి హద్దు, పడమర : కర్రి ముసలయ్య గారి ఆస్తి హద్దు, ఉత్తరం : భువనం లింగారెడ్డి ఆస్తి హద్దు.

**ఐటమ్ నెం.2:** పల్నాడు జిల్లా, ముప్పాళ్ళ మండలం, గోళ్ళపాడు గ్రామ డి.నెం. 82-1లోని య.1.18 సెంట్ల మెట్ట భూమికి హద్దులు. తూర్పు : అట్లూరి నాగేశ్వరరావుగారి ఆస్తి హద్దు, దక్షిణం : మరస రాంబాబు గారి ఆస్తి హద్దు, పడమర : బెల్లంకొండ వీరాంజనేయులు గారి ఆస్తి హద్దు, ఉత్తరం : యేరువ అప్పిరెడ్డి గారి ఆస్తి హద్దు

**ఐటమ్ నెం.3:**పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, ములకలూరు శివారు పెద్దరెడ్డిపాలెం గ్రామ డి.నెం. 207

**ఐటమ్ నెం.1 :** ఆర్.సి.సి. డాబా ఇల్లు విస్తీర్ణం 500 చ॥ అడు॥లు హద్దులు : తూర్పు : ఇండ్లమూరి వెంకటేశ్వర్లు గారి ఆస్తి హద్దు26.3 అడు॥, దక్షిణం : సబ్ ఐటమ్ నెం.2 మరియు రాకపోకలకు జాయింటు స్థలము42 అడు॥ , పడమర : గల్లి బజారు26.3 అడు॥,ఉత్తరం : ఇండ్లమూరి రామకోటేశ్వరరావు స్థలము 40.6 అడు॥

**ఐటమ్ నెం.2 :** 54 చ॥గ॥ స్థలమునకు హద్దులు - తూర్పు : జాయింటు దారి 15 అడు॥, దక్షిణం : ఇండ్లమూరి బాయమ్మ 27 అడు॥, పడమర : గల్లి బజారు 21 అడు॥ ఉత్తరం : సబ్ ఐటమ్ నెం.1, 27 అడు॥

వాయిదా తేది :23-01-2023

బై కోర్టు ఆర్డర్ :

**శ్రీ బి.అనిల్ కుమార్,**
**పిటీనర్ తరుపు అడ్వకేట్, నరసరావుపేట.**

## విజృంభిస్తున్న చలి పులి

(మొదటి పేజీ తరువాయి)

నమోదు అవుతున్నాయి. రాత్రి వేళ 12 నుంచి 14 డిగ్రీల వరకు నమోదవుతోంది. గతంలో ఇంత తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు అయిన పరిస్థితులు లేవు. గత ఏడాది కన్నా ఈ ఏడాది చలి తీవ్రత ఎక్కువగా ఉందంటున్నారు.

**పైర్లకు మేలు చేస్తున్న మంచు**

జిల్లాలో చలి తీవ్రత ప్రజలను ఇబ్బందికి గురిచేస్తున్నా పత్తి, మిర్చి తదితర పంటలకు మేలు చేస్తోంది. చలి వల్ల మొక్కలు ఎండిపోకుండా కాపాడుకోగలుతున్నారు.నీటి వినియోగం కూడా పెద్దగా ఉండటం లేదు. మంచు వల్ల పత్తికి మరోకసారి దిగుబడి వచ్చే అవకాశాలు ఉన్నాయని రైతులు చెబుతున్నారు. మిర్చికి మాత్రం చలి వల్ల తెగుళ్లు పెరుగుతున్నాయనే వాదనా లేకపోలేదు.

## అక్రమ తరలింపు గుట్టు రట్టు

(మొదటి పేజీ తరువాయి)

పార్వతీపురం రేషన్ షాపు నుండి ఒక వాహనంలో రేషన్ బియ్యం వెంకటరమణ ట్రేడర్స్ రైస్ మిల్లులో దిగుమతి అవుతుండగా పట్టుకుని వాహనంలోని 55 బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ మైలా శ్రీనివాసరావు అదుపులోకి తీసుకొని విచారించగా జి.వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తి దీనికి సూత్రదారిగా తేలింది. దీంతోపాటు వెంకటరమణ ట్రేడర్స్ రైస్ మిల్లులోని 396 క్వింటాళ్ల బియ్యం బ్యాగులను స్వాధీనం చేసుకుని వ్యాపారి వెంకటేశ్వర్‌రెడ్డి, డ్రైవర్ శ్రీనివాసరావు, నిర్వాహకులు అంజిబాబు, రైస్‌మిల్ ప్రొప్రైటర్ రావులపల్లి వెంకట సాంబశివరావుపై క్రిమినల్ కేసుతోపాటు 6ఎ కేసు నమోదు చేశారు. తనిఖీల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ టి.లక్ష్మారెడ్డి, ఎస్ఐ రామచంద్రరావు, సివిల్ సప్లయీస్ డిప్యూటీ తమశీల్దార్ విద్యాసాగర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉరేసుకోని ఫోటో గ్రాఫర్ ఆత్మహత్య

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆర్థిక బాధలు తాళలేక ఫోటో గ్రాఫర్ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం స్థానిక గుంటూరు బృందావన్‌గార్డెన్స్‌లో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం బృందావన్ గార్డెన్స్‌లో నివాసం ఉంటున్న కోటగిరి చంద్రరావు (45) ఫోటో గ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. అప్పుల బాధ తాళలేక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు పట్టాభిపురం పోలీసులు తెలిపారు. గదిలోకి వెళ్లిన చంద్రరావు చాలా సేపటికి బయటకు రాకపోవడంతో గమనించిన భార్య సుజాత తన మరిది సహాయంతో తలుపు పగులగొట్టి చూడగా ఉరివేసుకుని కనిపించాడు. ఆమె వెంటనే హైమా ఆసుపత్రికి , తరువాత ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్లగా డ్యూటీ డాక్టర్ పరీక్షించి వెంకట్రావు చనిపోయినట్లు తెలిపారు. పట్టాభిపురం సిఐ రాజశేఖర్ రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండండి

**ప్రజాశక్తి- పిడుగురాళ్ల :** మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలని మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ,రైల్వే పోలీసులు తెలిపారు. మంగళవారం పిడుగురాళ్ల రైల్వేస్టేషన్లో మానవ అక్రమ రవాణా,పోక్సో చట్టం,బాల కార్మిక వ్యవస్థ,బాల్యవివాహాలు మొదలగు వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదరికం,నిరక్షరాస్యత వలన అనేక మంది మానవ అక్రమ రవాణా భారీన పడుతున్నారు. ఆ విధంగా అక్రమ రవాణా చేసిన వారిని వ్యభిచార వృత్తిలోకి దించడం,అవయవాల మార్పిడి కోసం ఉపయోగించడం,వెట్టిచాకిరి, యాచించడం,మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మొదలగు వివిధ కార్యకలాపాల కోసం అక్రమమార్కులు ఉపయోగిస్తున్నారు. మానవ అక్రమ రవాణాపై ప్రతిఒక్కరు చైతన్యం కలిగివుండాలి.కార్యక్రమంలో జిల్లా ఏహెచ్‌టీయూ విభాగం ఎస్సై అల్లూరి రెడ్డి ,రైల్వే సీఐ నాగార్జున రావు, హెడ్ కానిస్టేబుళ్ళు నాగలక్ష్మి ,చంద్ర శేఖర్ ,మంగమ్మ ,సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**ప్రజాశక్తి- చేబ్రోలు:** మండలంలోని శేకూరు పాలెంలో అగ్నిప్రమాదానికి గురైన రైతు కుటుంబాన్ని పరామర్శించి రూ. 20వేలు లు ఆర్థిక సహాయాన్ని స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మంగళవారం అందజేశారు. ఆ కుటుంబానికి భరోసాగా ఉంటామన్నారు అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు. అగ్నిప్రమాదంలో దూడలు మృతి : గేరా శివ నాగయ్య తండ్రి అప్పయ్య గేదల చావిడి పూర్తిగా కాలి బూడిదయ్యింది . ప్రమాదంలో మొత్తం గేదలు 3 మంటల్లో చిక్కుకొని ఎక్కువగా కాలడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.వీటిలో 2 సూడి గేదెలు కాగా,1 పాడి గేదె వున్నాయి.2 దూడలు పూర్తిగా కాలిపోయాయి.అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## పూర్వ విద్యార్థులకు ఫీజు రాయితీ

**ప్రజాశక్తి - ఎఎన్‌యు:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పూర్వ విద్యార్థుల ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం వీసీ పి.రాజశేఖర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. కమిటీ తీసుకున్న పలు నిర్ణయాలను విసి తెలిపారు. దూరవిద్య ద్వారా చదవాలనుకునే పూర్వ విద్యార్థులకు ఫీజు రాయితీ, వర్సిటీ లైబ్రరీ ద్వారా ఇన్‌ఫిలిబినెట్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం సహకారంతో పూర్వ విద్యార్థుల కమిటీ తరపున ఇంక్యుబేటర్ ఏర్పాటుకు సహకరిస్తే అందుకు అవసరమైన మౌలిక వసతులు వర్సిటీ కల్పిస్తుందని విసి తెలిపారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా నిర్వహించిన సమావేశంలో ఎయిర్ వైస్ మార్షల్ జె.రాజేంద్ర, శ్రీకిరణ్, డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ వైఎస్ కిరణ్మయి, వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ సయ్యద్ వలి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కరుణ, ప్రొఫెసర్ సరస్వతీరాజు, ప్రొఫెసర్ గంగాధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

**M.V.O.P. 253/2020**

*Between:*
Dasari Satya Vara Prasad, S/o. Satyanarayana, aged 48 years, Lorry Transport Business, R/o. D.No. 8-590/4, KSR Mega Complex, Raghavendra Eye Hospital Vadda, Ravulapalem.
***...Petitioner***

AND

***R-1:*** Konduru Sanjaya Kumar, S/o. Rama Rao, Hindu, aged 34 years, R/o. Driver of the Car, R/o. D.No. 5-24-36/1A, Ithanagar, Tenali, Guntur District (Driver of Swift Car bearing No. AP-09-CW 5635)
***...1st Respondent***

పై నంబరు పిటీషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 01-2-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**కె.వి.వి.ఎస్.ప్రసాద్**

రాజమండ్రి — అసోసియేషన్

10-1-2023 — రాజమండ్రి



**IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT :: HYDERABAD, TELANGANA O.S.NO. 1815 OF 2018**

**Between:**
**M/s. Aurobindo Pharma LTD.**
**...plantiff**

**AND**

**Danthuluri Rama Kiran & Others**
**...Defendants**

**To,**
**1. Danthuluri. Rmakiran. S/o. D.Varma Aged About 29 years, Plot No: 506, Om Sakthi Constructions, Near Fort City School Ring Raod, Vijayanagaram- 535002**
**2. Anusuri.Krishna Chaitanya, S/o. A. Satyanarayana Aged about 31 years, R/o, H.No. 1-13, app police Station, Payakarao peta, Visakhapatnam - Dist- 531126,**
**.....Defendants No: 1 and 3**

Where as the Plantiff Company filed the above suit against you for recovery of damages/money. The above suit is posted to **01-02-2023** for your appearance. You are hereby summoned to appear either in person or through your pleader with your defense if any at **10:30 A.M.** on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and determined exparte.

**(BY ORDER OF THE HON'BLE COURT)**

**M/s.R. CHAKRADHAR,**
**V.VIMALANAND,**
Advocates 6-1-295/1
Secunderabad- 2U



**IN THE COURT OF THE V[TH] JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS AT HYDERABAD, TELANGANA O.S.NO.. 2297 OF 2021**

**Between:**
**M/s. Aurobindopharma Ltd.**
**....Plantiff**

**AND**

**Vaka.Chaithanya & Others**
**....Defendents**

**To,**
**1. Ammisetty.Deepak. S/o, A.V. SrinivasaRao Aged about 26 years, Ho.No: 5-52B Thumuluru, Guntur - Dist, AP- 522302,**
**....Defendents No.: 3**

Whereas the Plaintiff Company filed the above suit against you for recovery of damages/money. The above suit is posted to 06-12-2023 for your appearance. You are hereby summoned to appear either in person or through your pleader with your derense if any at 10:30 A.M. on the above said date before the hon'ble Court, falling which the suit will be heard and determined exparte.

**(BY ORDER OF THE HON'BLE COURT)**

**M/S.R. CHAKARADHAR,**
**V.VIMALANAND,**
**Advocates,**
**6-1-295/1,padmaraonagar,**
**Secundrabad - 20**


## దుమ్ము రేపుతున్న క్వారీ రోడ్డు

### రోడ్డుపై బైటాయించిన మహిళలు

ప్రజాశక్తి- మేడికొండూరు : పేరేచర్ల డొంక కొండ క్వారీ రోడ్డులో లారీలు రాకపోకల సమయాల్లో దుమ్ములేచి తీవ్ర ఇబ్బందిగా ఉందని మహిళలు రోడ్డు పై భైఠాయించి ఆందోళనకు దిగిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.

ఆందోళన చేస్తున్న మహిళలు

ప్రజారోగ్య పరిరక్షణకు బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదని, పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వివరాల్లోకి వెళ్తే పేరేచర్ల డొంక క్వారీ రోడ్లో క్రషర్లకు చెందిన లోడు లారీలు ఈ మార్గంలో రాకపోకల నిత్యం తిరుగుతుంటాయి. లారీలు ప్రయాణంతో విపరీతమైన దుమ్ము వస్తుండటంతో స్థానికులకు ఊపిరితిత్తుల వ్యాధులు, తీవ్రమైన జలుబు దగ్గు, రకాల స్కిన్ ఎలర్జీలు బారిన పడి తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నామని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఆసుపత్రిలో చుట్టూ తిరుగుతూ వేల రూపాయల ఆసుపత్రులకు పెట్టాల్సివస్తుందని వాపోతున్నారు. కసర్లలో పొల్యూషన్ నిబంధనలకు లోబడి స్పింకర్లు ఏర్పాటు చేసుకొని దుమ్ము లేవకుండా నీటిని చల్లుతూ ఉండాలని, అదేవిధంగా రోడ్డుపైన లారీలు రాకపోకలు చేసేటప్పుడు దుమ్ము లేవకుండా నీటి ట్యాంకర్ల ద్వారా రోడ్లు తడపాలని పొల్యూషన్ నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పాటించకపోవడంతోనే పెద్ద ఎత్తున దుమ్ము వస్తుందని మహిళలు కోపోద్రిక్తులయ్యారు. విషయం తెలుసుకున్న మేడికొండూరు సిఐ అల్తాఫ్ హుస్సేన్, పేరేచర్ల గ్రామ సర్పంచ్ దేవరకొండ రాజ్ కుమార్లు అక్కడికి చేరుకొని మహిళలతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు. క్రషర్లు క్వారీల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి పొల్యూషన్ నియంత్రణకు వివిధ శాఖల అధికారులతో కూడా మాట్లాడతామని మహిళలకు హామీ ఇచ్చారు . దీంతో ఆందోళన విరమించారు .


## సర్వసభ్య సమావేశ ప్రకటన

**గుంటూరు సిటీ, శామలానగర్, కాపురస్తులు 1) మెట్టు చినమల్లారెడ్డి గారు కుమారుడు మెట్టు సత్యనారాయణ రెడ్డి, 2) మెట్టు సీతారామిరెడ్డి గారి కుమారుడు మెట్టు కృష్ణారెడ్డి, 3) మెట్టు గోవిందరెడ్డి గారి కుమారుడు మెట్టు బలరామ్ రెడ్డి, 4) మెట్టు రాఘవరెడ్డి గారి కుమారుడు మెట్టు లక్ష్మీనారాయణ రెడ్డి, 5) మెట్టు సాంబశివారెడ్డి గార్లు తెలియజేయునది ఏమనగా...**

మా నలుగురు కాక యింకయును వంశపారం పర్య సభ్యులమగు మన పెద్దలు దికొండవీడు ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపించి తదనుగుణంగా విద్యా సంస్థలు గొర్ల హనిమిరెడ్డి - మెట్టు చినమల్లారెడ్డి జూనియర్ & డిగ్రీ కాలేజస్‌గా గుంటూరు నందు స్థాపించియున్నారు. కొన్ని అనివార్య కారణముల మూలముగా సదురు సొసైటీ సభ్యులు కలవడం జరగని కారణముగా సొసైటీ అనుకొన్న లక్ష్యములు నెరవేరునందున, మరల పై వారసత్వ సభ్యులము అయిన మేము జనరల్ బాడీ సభ్యుల సమావేశము ఏర్పరచుకొని మన సొసైటీని పునరుద్ధించుకొని మంచి విద్యా బుద్దులు చెప్పి నేర్పించగలందులకు మన కొండవీడు సొసైటీ, గుంటూరులో వున్న సభ్యులకు తెలియపరచు లందులకు ఎవరి సభ్యుల దగ్గర వారి సభ్యత్వ రశీదులను తీసుకొని వచ్చి ది.26-01-2023వ తేదీన ఉదయం 2 గం॥ నుండి మధ్యాహ్నం 4 గం॥ల వరకు సదరు కాలేజీ ప్రాంగణములో సదరు సభ్యులము సమావేశ పరుచుటకు నిర్ణయించుకొనటమైనది తెలియ పరుచుచున్నాము. **ఈ ప్రకటన మన కొండవీడు ఎడ్యుకేషన్ సొసైటీకి మంచి చేయుట గురించి తెలియపరచుచున్నాము.**

**మెట్టు సత్యనారాయణ రెడ్డి, మెట్టు కృష్ణారెడ్డి, మెట్టు బలరామిరెడ్డి, మెట్టు లక్ష్మీనారాయణరెడ్డి, మెట్టు సాంబశివారెడ్డి**


## తండ్రీకొడుకుల ఘర్షణలో తండ్రి మృతి

ప్రజాశక్తి-కొల్లిపర

తండ్రీ కొడుకుల మధ్య ఘర్షణలో తండ్రి మృతి చెందిన ఘటన సోమవారం అర్ధరాత్రి కొల్లిపర మండలం బొమ్మవాని పాలెం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం దూసరి రాజు(55) అర్ధరాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చిన కొడుకు దూసరి మౌని కుమార్‌తో గొడవ పడ్డారు. మద్యం మత్తులో ఉన్న కొడుకు తండ్రిని బలవంతంగా నెట్టడంతో వెనకనే ఉన్న గోడకు తల తగిలి రాజుకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని మౌని కుమారుని అదుపులో తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆర్ రవీంద్రారెడ్డి తెలిపారు.

## కోడి పందేలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి -నాదెండ్ల

సంక్రాంతి పండుగకి కోడిపందాలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నాదెండ్ల ఎస్ఐ ఆవులు భాస్కరరావు అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఎస్పి ఆదేశాల మేర జిల్లాలో కోడిపందాలు నిర్వహించేందుకు ఎటువంటి అనుమతులు లేవని ఆయన తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా కోడిపందాలు, జూదం ‍హించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, రౌడీషీట్ ఓపెన్ చేస్తామని ఆయన హెచ్చరించారు. సంక్రాంతి పండుగను మూడు రోజులు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు


# SATTENAPALLE MUNICIPALITY : SATTENAPALLE

## E - PROCUREMENT SHORT TENDER NOTICE

**SHORT TENDER NOTICE NO.31/2022-23/ E1/SAPMPLTY DT. 10-01-2023**

| | | |
|---|---|---|
| 1. | No. of works | 4 Nos |
| 2. | Total Value of Works | 7.53 Lakhs |
| 3. | Bid Document Download Starting Date | 11/01/2023 11:00 AM |
| 4. | Bid Document Download End Date | 20/01/2023 2:00 PM |
| 5. | Last Date & Time for receipt of bids | 20/01/2023 3:00 PM |
| 6. | Bid Opening Date | 20/01/2023 4:00 PM |

Furtherdetailscanbeseen@e-Procurementmarketplaceat
www. tender. apeprocurement.gov.in

**Sd/- Commissioner, SATTENAPALLE MUNICIPALITY : SATTENAPALLE.**



# చిలకలూరిపేట పురపాలక సంఘం

**Roc.No. 370/Works/2022/E1** **Date:09.01.2023**

**E:Procur€ment Notice**

**I. Number of Works: 29 (Short tender)**
**2. Estimate Contract Value : 1,10,22,860/-**
**3. Name of Work: -** Construction of Roads, Drains & Culverts at various places in Chilakaluripet Municipality under GGMP
4. Bid Document Download Start Date: 10.01.2023 11.00 AM
5. Bid Document Download End Date: 17.01.2023 4.00 PM
6.Bid Submission Closing date: 1701.2023 4.30 PM

**II 1.Number of Works: 5 (New) 2. Estimate Contract Value: 91,80,076/-**
**Name of Work: -** Construction ofGTS, Roads and compound wall at various places in Chilakaluripet Municipali!y under General Funds, 15th FC
4. Bid Document Download Start Date: 10.01.2023 1 1.00 RM
5. Bid Documént Download End Date: 24.01.2023 4.00 PM
6. Bid Submission 24.01.2023 4.30 PM•
7. Name and address of the office: Sri.Ch.GovindaRao, Commissioner,
Chilakaluripet Municipality
Phone: 08647-253994, 9849907247
For other details Visit: https://tender.apeprocurement.gov.in

స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ చిలకలూరిపేట

**Sd/- Commissioner,**
**Chilakaluripet Municipality**



**మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో**
**ఐ.పి.నెం. 50/2022**

Between :
యలగాల అంజయ్య ...పిటిషనర్.
మరియు
చిట్టిబోయిన పూర్ణయ్య మరియు ఇతరులు.. .... రెస్పాండెంట్స్.

1. చిట్టిబోయిన పూర్ణయ్య (60సం॥) s/o సుబ్బరామయ్య వ్యవసాయం & వ్యాపారం డోర్ నెం. 148, జొన్నతాళి గ్రామం, మార్టూరు మం॥, బాపట్ల జిల్లా, అద్దంకి జెసిజెసి.
2. గుమ్మా శ్రీను (45సం॥) s/o సుబ్బయ్య పొటేళ్ళ వ్యాపారం ఇంటి డి.నెం. 2-89 మంగళకుంట, తర్లుబాడు గ్రామం, మండలం, ప్రకాశం జిల్లా.
3. మర్రి వెంకటేశ్వర్లు (75సం॥) s/o వీరస్వామి పొటేళ్ళ వ్యాపారం ఇంటి డి.నెం. 1-85 పసుమర్రు గ్రామం, చిలుకలూరి పేట మండలం జెసిజెసి, పల్నాడు జిల్లా.
4. దేవినీడి వెంకటేశ్వర్లు (56సం॥) s/o శ్రీనివాసరావు టుబాకో వ్యాపారం. ఇంటి డి.నెం. 3-33 పసుమర్రు గ్రామం, చిలుకలూరి పేట మండలం జెసిజెసి, పల్నాడు జిల్లా.
5.నిమ్మల హరిబాబు (50సం॥) s/o రామక్రిష్ణారావు ఫైనాన్స్ వ్యాపారం. ఇంటి డి.నెం. 4-32 పసుమర్రు గ్రామం, చిలుకలూరి పేట మండలం జెసిజెసి, పల్నాడు జిల్లా.
6. గడిపూడి సత్యం (60సం॥) s/o వెంకయ్య వ్యవసాయం. ఇంటి డి.నెం. 4-33 పసుమర్రు గ్రామం,చిలుకలూరి పేట మండలం జెసిజెసి, పల్నాడు జిల్లా.
7. గొట్టిపాటి వెంకటేశ్వర్లు (75సం॥) s/o నరసయ్య వ్యవసాయం. ఇంటిడి.నెం. 1-88 పసుమర్రు గ్రామం, చిలుకలూరి పేట మండలం జెసిజెసి, పల్నాడు జిల్లా.
8.వీరగంధం రవి (45సం॥) s/o ఆదినారాయణ వ్యవసాయం. ఇంటి డి.నెం. 4-33 పసుమర్రు గ్రామం, చిలుకలూరి పేట మండలం జెసిజెసి, పల్నాడు జిల్లా.
9. ప్రతిపాటి హరిబాబు (50సం॥) s/o నాగబూషణం వ్యవసాయం. ఇంటి డి.నెం. 5-32 పసుమర్రు గ్రామం, చిలుకలూరి పేట మండలం జెసిజెసి, పల్నాడు జిల్లా.
10.మేకల వెంకట్రావు (45సం॥) s/o వీరయ్య పొటేళ్ళ వ్యాపారం ఇంటి డి.నెం. 2-14 గురవాయ పాలెం గ్రామం, నరసరావుపేట మండలం జెసిజెసి, పల్నాడు జిల్లా.
11.యలగాల వీరస్వామి (55సం॥) s/o బుచ్చయ్య ఫైనాన్స్ వ్యాపారం. ఇంటి డి.నెం. 3-21పసుమర్రు గ్రామం, చిలుకలూరి పేట, మండలం జెసిజెసి, పల్నాడు జిల్లా.
12.యలగాల కోటయ్య (45సం॥) s/o బుల్లెయ్య పొటేళ్ళ వ్యాపారం. ఇంటి డి.నెం. 2-22 పసుమర్రు గ్రామం, చిలుకలూరి పేట మండలం జెసిజెసి, పల్నాడు జిల్లా.
13.కంచుగంటి కోటేశ్వరరావు (35సం॥) s/o పర్వతాలు, చిట్స్ వ్యాపారం డోర్ నెం. 1-87, సురవరపుపల్లె గ్రామం, మార్టూరు మం॥, బాపట్ల జిల్లా, అద్దంకి జెసిజెసి.
14.అంబటి గంగయ్య (40సం॥) s/o లక్షయ్య ఫైనాన్స్ వ్యాపారం ఇంటి డి.నెం. 333 మీర్జాపేట, తర్లుబాడు గ్రామం, మండలం, ప్రకాశం జిల్లా.
15. బొట్టు అచ్చయ్య (45సం॥) s/o గురవయ్య ఫైనాన్స్ వ్యాపారం ఇంటి డి.నెం. 333 పెద్దగుడిపాడు గ్రామం,యర్రగొండపాలెం మండలం, ప్రకాశం జిల్లా.మార్కాపురం జెసిజెసి
16. బొద్దూరి మోహనరెడ్డి (61సం॥) s/o రామిరెడ్డి చిట్స్ వ్యాపారం ఇంటి డి.నెం.1-14 మానుకొండవారి పాలెం గ్రామం,చిలకలూరిపేట మండలం, జెసిజెసి పల్నాడు జిల్లా.
17. జెట్టి శ్రీనివాసరరావు (45సం॥) s/o సుబ్బారావు చిట్స్ వ్యాపారం ఇంటి డి.నెం.2-74 ఏలూరుగ్రామం, చిలకలూరిపేట మండలం, జెసిజెసి పల్నాడు జిల్లా.
18.కక్కెర శేషమ్మ (62 సం॥) w/o మోహన్‌రావు గృహిణి ఇంటి డి.నెం.1-36 తిమ్మాపురం గ్రామం, యడ్లపాడు మండలం, చిలకలూరిపేట జెసిజెసి పల్నాడు జిల్లా.
19.కక్కెర మధు (40 సం॥) s/o మోహన్‌రావు ప్రైవేటు ఉద్యోగి ఇంటి డి.నెం.2-39 పసుమర్రు గ్రామం, చిలకలూరిపేట మండలం, జెసిజెసి పల్నాడు జిల్లా.
20.ముద్దన విజయలక్ష్మి(45 సం॥) w/o నగేష్ ఫైనాన్స్ వ్యాపారం ఇంటి డి.నెం.1-36 తిమ్మాపురం గ్రామం, యడ్లపాడు మండలం, చిలకలూరిపేట జెసిజెసి పల్నాడు జిల్లా.
21. ముద్దన మాధవి (42 సం॥) D/o మోహన్‌రావు ఫైనాన్స్ వ్యాపారం ఇంటి డి.నెం.1-36 తిమ్మాపురం గ్రామం, యడ్లపాడు మండలం, చిలకలూరిపేట జెసిజెసి పల్నాడు జిల్లా.
22. కామేపల్లి పద్మ(40 సం॥) w/o రాజశేఖర్ గృహిణి ఇంటి డి.నెం.2-35 రాంకూర్ H/o,వలపర్ల మండలం, మార్టూరు మండలం, బాపట్ల జిల్లా, అద్దంకి జెసిజెసి
23. దొడ్డా కిష్టమూర్తి (65 సం॥) s/o సుబ్బయ్య ఫైనాన్స్ వ్యాపారం ఇంటి డి.నెం.3-32 పసుమర్రు గ్రామం, చిలకలూరిపేట మండలం, జెసిజెసి పల్నాడు జిల్లా.
24. గొట్టిపాటి లక్ష్మణబాబు (45 సం॥) s/o సీతారామయ్య చిట్స్ వ్యాపారం ఇంటి డి.నెం.2-135 పసుమర్రు గ్రామం, చిలకలూరిపేట మండలం, జెసిజెసి పల్నాడు జిల్లా.
25.గంగుల ఆవలరాజు (50సం॥) s/o రాజయ్య పొటేళ్ళ వ్యాపారం ఇంటి డి.నెం.4-67 జమ్మిదొర్నాల () దొర్నాల గ్రామం, మరియు మండలం, ప్రకాశంజిల్లా, మార్కాపురం జెసిజెసి
26.కుంభా శ్రీరాములు (65సం॥) s/o కోటయ్య వ్యాపారం ఇంటి డి.నెం.3-33 మోపూరి వారిపాలెం గ్రామం, నరసరావుపేట మండలం జెసిజెసి పల్నాడు జిల్లా
27.నెక్కల యల్లయ్య(40సం॥) s/o రాజయ్య పొటేళ్ళ వ్యాపారం ఇంటి డి.నెం.1-35 పెద్దగుడిపాడు గ్రామం, యర్రగొండపాలెం మండలం, ప్రకాశం జిల్లా. మార్కాపురం జెసిజెసి
28.గుర్రం నాగేశ్వరరావు (50సం॥) s/o రామారావు ఫైనాన్స్ వ్యాపారం ఇంటి డి.నెం 4-32 వినాయకుని ఆలయం ప్రక్కన, మూడవ అంతస్థు, హిమని మెడికల్స్ పోలీస్ స్టేషన్ బజార్ చిలకలూరి పేట పట్టణం, మండలం జెసిజెసి పల్నాడు జిల్లా.
29.ఆలపాటి లక్ష్మికుమారి (55సం॥) w/o పూర్ణచంద్రరావు గృహిణి ఇంటి అడ్రస్ చిన్నశారద స్కూల్, వేజర్ల వారి వీధి, చిలకలూరిపేట పట్టణం, మండలం జెసిజెసి పల్నాడు జిల్లా.
30.గ్రంధి సుబ్బయ్య (40 సం॥) s/o కోటయ్య పొటేళ్ళ వ్యాపారం ఇంటిడి.నెం 2-35 గోపాళంవారి పాలెం చిలకలూరిపేట మండలం జెసిజెసి పల్నాడు జిల్లా.

....రెస్పాండెంట్స్.

సదరు పై నెం ఇన్‌సాల్‌వెన్సీ పిటిషన్‌లో రెస్పాండెంట్‌లకు పిటిషనర్ బాకీలు చెల్లించలేని పరిస్థితులలో ఉండి సదరు పిటిషనర్ తనను ఇన్‌సాల్‌వెంటుగా ధృవీకరించమని పిటిషన్ దాఖలు చేసినందున సదరు ఇన్‌సాల్‌వెన్సీ పిటిషన్‌లో చూపబడిన రెస్పాండెంట్స్ కాకుండా ఇంకనూ పిటిషనర్ ఎవరికైన బాకీలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ది: 18-01-2023 తేదీన పైకోర్టు వారి ఎదుట ఉదయం10.30 ని॥ లకు ప్రత్యక్షంగా కానీ, న్యాయవాది ద్వారా కానీ హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల వారిని పరోక్షమందు పిటిషను తీర్మానించబడును.

వాయిదా తేది : 18-01-2023

**ఇట్లు,**
**ఎస్.జి.ఎస్.పి.నాగేశ్వరరావు,**
**పిటిషనర్ తరపు న్యాయవాది,**
**నరసరావుపేట, పల్నాడుజిల్లా**
**సెల్.నెం. 9441081262.**

చిలకలూరిపేటలో జెండావిష్కరణలో నాయకులు

## సిఐటియు జెండావిష్కరణలు

**ప్రజాశక్తి - చిలకలూరిపేట**

బెంగుళూరులో ఈనెల 18-22 తేదీల్లో నిర్వహించే సిఐటియు జాతీయ మహాసభ జయప్రదం కోసం పట్టణంలోని సిఐటియు కార్యాలయం వద్ద జెండాను నాయకులు ఎస్.బాబు ఆవిష్కరించారు. మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వడంతోపాటు కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 1ని రద్దు చేయాలన్నారు. బి.కోటనాయక్, పి.రాజు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో జెండా విష్కరణలో ఆటో కార్మికులు

**ప్రజాశక్తి-పిడుగురాళ్ల**

పట్టణంలోని పిల్లుట్ల రోడ్లలో రిక్షా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండాను సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు ఆవిష్కరించి మాట్లాడారు. కార్మిక హక్కులను ప్రధాని మోడీ కాలరాస్తుంటే రాష్ట్రంలో ఉద్యమాలను అణచేలా సిఎం జీవో ఇచ్చారని విమర్శించారు. కార్యక్రమంలో రిక్షా కార్మికులు పుల్లయ్య, బాబు, కనకయ్య, అంబటి బిక్షం, దేవదాసు, ఎం.చిన్నసత్యాల, ప్రభాకర్, లింగయ్య, దావీదు, జీవ, ముక్కంటి, చిన్న పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి

## మాతా, శిశు మరణాలపై సమీక్ష

**ప్రజాశక్తి - పల్నాడు జిల్లా**

మాతా, శిశు మరణాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా వైద్యాధికారి శోభరాణి సూచించారు. ఈ అంశంపై జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో జిల్లాస్థాయి సమీక్ష మంగళవారం నిర్వహించారు. శోభారాణి మాట్లాడుతూ డిసెంబర్‌లో రెండు మాతృ మరణాలు సంభవించాయని చెప్పి వాటి వివరాలు తెలుసుకున్నారు. సమావేశంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ బివి రంగారావు, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ చంద్రశేఖర్, డిఐఒ డాక్టర్ గీతాంజలి, సింధుజ, హనుమకుమార్, రాజేష్, కృష్ణకుమార్ పాల్గొన్నారు.

వినుకొండలో నిరసన ప్రదర్శన చేస్తున్న అఖిల పక్ష రాజకీయ పార్టీలు

వినుకొండలో జీవో ప్రతులను దహనం చేస్తున్న సిఐటియు నాయకులు

# ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపేలా జీవో

**ప్రజాశక్తి - వినుకొండ**

ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాతం మోపేలా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో1ను రద్దు చేయాలని అఖిలపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేశాయి. తొౌతుల ఆర్టీసీ బస్టాండ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసిన నాయకులు అనంతరం ప్రదర్శనగా తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు కె.హనుమంత్‌రెడ్డి, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, టిడిపి జిల్లా నాయకులు పి.నాగేశ్వరరావు, పీవీ సురేష్‌బాబు, జనసేన జిల్లా నాయకులు ఎన్.శ్రీనివాస రావు మాట్లాడారు. ప్రజల హక్కులను కాలరాస్తూ ఇచ్చిన జీవో రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. జీవోను రద్దు చేసే వరకూ పోరాడతామని స్పష్టం చేశారు. ధర్నాలో నాయకులు శివరామ కృష్ణ, ఎ.ఆంజనేయులు, బి.వెంకటేశ్వర్లు, జి.బుజ్జి బాబు, సిహెచ్.సురేష్, వెంకటేశ్వర్లు, పి.దాసయ్య, డి.కోటేశ్వరరావు, వి.ప్రశాంత్, బి.నాగార్జున గోవిందరాజులు, ఎం.కొండ లు, ఆర్‌కె.నాయుడు, బి.శ్రీనివాసరావు, యు.రాము, బి.సాగర్, పి.వెంకటేశ్వర్లు, పవన్‌కుమార్, వందనం, మస్తాన్, జానీ ఫరూక్, సాంబయ్య, లక్ష్మీ పాల్గొన్నారు.

**జీవో ప్రతులు దహనం**

స్థానిక కారంపూడి రోడ్డులోని రాష్ట్ర రహదారిపై జీవో ప్రతులను సిఐటియు ఆధ్వర్యంలో దహనం చేశారు. సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో పోరాడుతున్న భారతీయులను అణచివేసేందుకు బ్రిటీష్ ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని ఇప్పుడు రాష్ట్ర ప్రజలపై మోపుతున్నారని మండిపడ్డారు. భావ ప్రకటన స్వేచ్ఛను హరించే ఈ జీవో దుర్మార్గమన్నారు. నాయకులు ఎ.ఆంజనేయులు, బి.వెంకటేశ్వరరావు, శివరామకృష్ణ, బి.కోటయ్య, మదార్‌వలి, సురేష్‌రాజా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-సత్తెనపల్లి**

జీవో 1కు వ్యతిరేకంగా సిఐటియు, చేనేత కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం స్థానిక గార్లపాడు బస్టాండ్ సెంటర్లో జీవో ప్రతులను దహనం చేశారు. సిఐటియు మండల, పట్టణ కార్యదర్శులు వి.మహేష్‌బాబు, ఎం.హరి పోతురాజు మాట్లాడారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే ప్రభుత్వం ఈ జీవోను తెచ్చిందని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాదయాత్ర చేసిన జగన్‌కు నేడు ఇతర పార్టీల కార్యక్రమాలు మింగుడు పడడం లేదని విమర్శించారు. జీవోలతో ఉద్యమాలను ఆపలేరని, జీవోను రద్దు చేసే వరకూ పోరాడతామని స్పష్టం చేశారు. నిరసనలో నాయకులు సిహెచ్ వెంకయ్య, జె.రాజ్ కుమార్, ఆర్.పురుషోత్తం, ఎ.ప్రసాదరావు, జి.సుసులోవ్ పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో జీవో ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

## ఈ మార్గానికి మరమ్మతు సత్వర అవసరం..

**ప్రజాశక్తి - నాదెండ్ల**

మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం మీదుగా కోటప్పకొండకు వేల సంఖ్యలో వాహనాలు వచ్చివెళ్తుంటాయి. అయితే ఆ మార్గం పూర్తిగా దెబ్బతిని గుంతలమయమైంది. మహాశివరాత్రి నేపథ్యంలో రాష్ట్ర పండుగ అయినా కోటప్పకొండ తిరునాళ్లకు ఈ మార్గంలో వేలాది వాహనాలు వెళ్లాల్సి ఉంటుంది. ఈ క్రమంలో సందర్శకులకు ఇబ్బందుల్లేకుండా సత్వరమే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కోటప్పకొండకు వెళ్లడానికి చిలకలూరిపేట - నరసరావుపేట మార్గంలోని అమీన్‌సాహెబ్‌పాలెం నుండి ఉండే ఈ మార్గం చాలా దగ్గరి దారి కావడంతో అధిక శాతం సందర్శకులు ఇటుగానే ప్రయాణిస్తుంటారు. వీరితోపాటు అమీన్‌సాహెబ్‌పాలెం, కొత్తపాలెం, కనపర్రు, బుక్కాపురం, ఏనుగుంపాలెం, ఇర్లపాడు, బసికాపురం, సాతులూరు, చందారం, తూబాడు, నాదెండ్ల, గురజవోలు, చిరుమామిళ్ల, దొండపాడు, మేరికపూడి, పొనుగుపాడు తదితర అనేక గ్రామాల వారూ అమీన్‌సాహెబ్ పాలెం మీదుగానే ట్రాక్టర్లు, ఆటోలు, ఇతర వాహనాల్లో కోటప్పకొండకు వెళ్తారు. ఈ రోడ్డును ఇలాగే వదిలేస్తే ద్విచక్ర వాహనాలు వెళ్లడానికే కష్టంగా ఉంటుందని, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు కోరారు.

## కోలాహలంగా రంగవల్లుల పోటీలు

**ప్రజాశక్తి - మాచర్ల**

సంక్రాంతి సందర్భంగా పట్టణంలోని ప్రతిభ పలనాడు వికాస్ డిగ్రీ కళాశాల విద్యార్థినులకు రంగవల్లి పోటీలు మంగళవారం నిర్వహించగా విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్‌యార్డు చైర్మన్ టి.వెంకటేశ్వరరెడ్డి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులు తెలుసుకోవాలని, వాటి పరిరక్షణకు పాటు పడాలని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ఆహ్లాదకరంగా సంక్రాంతి వేడుకలు జరుగుతుంటాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రామకోటయ్య, పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి అధ్యక్షులు సాయి మార్కండేయరెడ్డి, ప్రతిభ కళాశాల డైరెక్టర్ నాగూర్ వలి పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం చేస్తున్న అతిథులు

## రూ.2.64 కోట్లతో నాడు-నేడు పనులు

- **నాలుగు చోట్ల అద్దె భవనాల్లో తరగతులు**
- **పల్నాడు జిల్లా గిరిజన సంక్షేమాధికారి ఎల్.వరలక్ష్మి**

**ప్రజాశక్తి - రెంటచింతల**

పల్నాడు జిల్లా వ్యాప్తంగా 23 గిరిజన సంక్షేమ పాఠశాలలు ఉన్నాయని నాడు - నేడు కింద రూ.2.64 కోట్లతో పనులు చేపట్టామని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎల్.వరలక్ష్మి తెలిపారు. ఈ మేరకు స్థానిక గిరిజన సంక్షేమ పాఠశాలలను మంగళవారం సందర్శించిన ఆమె ప్రిన్సిపాల్ మోహన్ నాగేశ్వరరావుతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. మొదటి విడతలో 11 రెసిడెన్షియల్ పాఠశా లలకు రూ.1.68 కోట్లు, 3 ఆశ్రమ పాఠశాలలకు రూ.70 లక్షలు, 3 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు రూ.10 లక్షలు మంజూరైనట్లు, రెండో దశలో 2 జిపి స్కూళ్లకు రూ.16 లక్షలు కేటాయించినట్లు వివరించారు. జిల్లాలో 19 చోట్ల ప్రభుత్వ భవనాలు ఉండగా నాలుగు చోట్ల మాత్రమే అద్దె భవనాలలో తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. 23 పాఠశాలలో 4393 మంది విద్యార్థులు ఉన్నారని, ఈ ఏడాది మార్చి 15 నిర్వహించే పదో తరగతి పరీక్షల్లో 800 మంది విద్యార్థులు హాజరు కాబోతున్నారని తెలిపారు.

# విస్తృతంగా సిఐటియు జెండావిష్కరణలు

జిఒ కాపీలు దహనం చేస్తున్న నళినీకాంత్, ఆటో డ్రైవర్లు

ప్రజాశక్తి-గుంటూరు

**బెంగుళూరులో ఈనెల 18 నుండి 22వ తేదీ వరకూ జరగనున్న సిఐటియు ఆలిండియా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ యూనియన్ అఖిల భారత కమిటీ పిలుపు మేరకు జిల్లాలో పలు ప్రాంతాల్లో సిఐటియు జెండాలను ఆవిష్కరించారు.**

గుంటూరు నగరంలో హిందూ కాలేజి ఆటో స్టాండ్ వద్ద జెండా ఆటోయూనియన్ నగర అధ్యక్షుడు షేక్.మస్తాన్‌వలి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి కె.నళినీకాంత్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు వేముల శ్రీను, కె.ఏడుకొండలు, డి.సునీల్, తిరుపతిరెడ్డి, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు. స్థానిక జిటి రోడ్డులో టింబర్ ముఠా యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు బురాన్ జెండాను ఆవిష్కరించారు. అలాగే గోరంట్లలో మున్సిపల్ వర్కర్స్, రామిరెడ్డి తోటలో భవన నిర్మాణ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి ముఖ్యవక్తగా పాల్గొని కార్మికుల్ని ఉద్దేశించి ప్రసంగించారు.కార్యక్రమంలో నగర నాయకులు ఆది నికల్సన్, టింబర్ ముఠా యూనియన్ నాయకులు ఎస్.కె.జిలానీ, ముఠా వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, మేస్త్రీ వెంకటేశ్వర్లు, హుస్సేన్, వలి, కార్మికులు పాల్గొన్నారు. స్థానిక గుజ్జనగుండ్లలోని భవన నిర్మాణ కార్మికుల అడ్డా, చేబ్రోలు హనుమయ్య కంపెనీ ఆటోస్టాండ్, నల్లపాడు ఆటో మున్సిపల్ మస్టర్ పాయింట్ వద్ద సిఐటియు పతాకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిఐటియు నగర పశ్చిమ కమిటీ ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు.

**జిఒ 1 కాపీలు దహనం**

రాష్ట్ర ప్రభుత్వం ర్యాలీలు, సభలు నిషేధిస్తూ జారీ చేసిన జిఒ 1కి వ్యతిరేకంగా నగరంలోని హిందూ కాలేజి ఆటో స్టాండ్, జిటి రోడ్డులో ముఠా వర్కర్స్ యూనియన్, గోరంట్ల, నల్లపాడులో మున్సిపల్ వర్కర్స్, హనుమయ్య కంపెనీ వద్ద ఆటో డ్రైవర్లు, గుజ్జనగుండ్ల, రామిరెడ్డి తోటలో భవన నిర్మాణ కార్మికులు జిఒ కాపీలను దగ్ధం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు అప్రజాస్వామికమని, తక్షనమే ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.

**పెదనందిపాడు రూరల్ :** పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్‌లో సిఐటియు జెండాను మండల అధ్యక్షురాలు ఫణిదం భువనేశ్వరి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి రమేష్‌బాబు, పఠాన్ సలీమ్, చుక్కా యానాదులు, మద్దూరి రమణ, జంపని రామారావు,పి.రమణ పాల్గొన్నారు.

**మేడికొండూరు :** మేడికొండూరు మండలం పేరేచర్ల సెంటర్ నీకో ఆగ్రో కంపెనీలో సిఐటియు అఖిల భారత మహాసభల సందర్భంగా జెండాను మండల అధ్యక్షులు షేక్ బాషా ఆవిష్కరించారు. ఆటో స్టాండ్ వద్ద సిఐటియు పతాకాన్ని జిల్లా నాయకులు వడ్డే బాజిబాబు, యూనియన్ నాయకులు బాబు, శివబాబు ఆవిష్కరించారు.

**తాడికొండ :**తాడికొండ గాంధీపార్కు వద్ద సిఐటియు జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, నాయకులు కె జగన్,షేక్ హుస్సేన్,నూతక్కి సాంబయ్య పాల్గొన్నారు.

**పెదకాకాని :**గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సిఐటియు పతాకాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ బెంగళూరులో ఈనెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు సిఐటియు అఖిల భారత మహాసభ లు జరుగుతున్నాయని దానిలో భాగంగానే జిల్లాలో అన్ని యూనియన్లు అన్ని మండల కేంద్రాల్లో సిఐటియు పతాకావిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ శివాజీ, గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి ఆదిలక్ష్మి, రామస్వామి, ఆనంద్, సురేష్, రామారావు పాల్గొన్నారు.

## పలు చోట్ల జిఒ 1 ప్రతులు దహనం

**తుళ్లూరు :** తుళ్లూరు సిఐటియు కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు నల్లగొండ కోటేశ్వరరావు, పంచాయతీ కార్యాలయం వద్ద లేళ్ల సుఖవేణి జెండాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ప్రసంగించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు రేణుక, దుర్గ, గోపి, ఎస్ కోటేశ్వరరావు, శిరీష, జెట్టి లక్ష్మి తిరుపతమ్మ, గంగోలు శివపార్వతి, మేరీ సత్యవతి,వీర్లంకమ్మ,దేవ మాత పాల్గొన్నారు.తుళ్లూరులోని విట్ యూనివర్శిటీ ఆటో స్టాండ్ వద్ద ఆటో స్టాండ్ అధ్యక్షులు అశోక్ సిఐటియు జెండా ఆవిష్కరించారు. సిఐటియు నాయకులు ఎం భాగ్యరాజు, ఏడుకొండలు, కిషోర్ పాల్గొన్నారు.

**మంగళగిరి రూరల్ :** నిడమర్రు రావిచెట్టు సెంటర్ వద్ద సిఐటియు జెండాను సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజ్ ఆవిష్కరించారు. ఎర్రబాలెంలో సిఐటియు జెండాను రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం నాయకురాలు తోకల ఆదిలక్ష్మి ఆవిష్కరించగా, కార్యక్రమంలో రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి ప్రసంగించారు.

**ఫిరంగిపురం :**సొలస బస్టాండ్ వద్ద సిఐటియు పతాకాన్ని సిఐటియు నాయకులు ఇబ్రహీం ఆవిష్కరించారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవన రద్దు చేయాలని కోరుతూ నిరసన తెలిపారు. కారక్రమంలో నాయకులు ఎస్ఎం వలి ప్రసంగించారు.

**మంగళగిరి:** మంగళగిరి మెయిన్ బజారు పూల మార్కెట్ సెంటర్‌లో సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు పతాకాన్ని సీనియర్ సిఐటియు నాయకులు జే వి రాఘవులు అవిష్కరించారు. ఈసందర్భంగ జరిగిన కార్యక్రమానికి సిఐటియు పట్టణ కార్యదర్శ వై కమలాకర్ అధ్యక్షత వహించారు. అనంతరం జీవో ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో తాటి వెంకటేశ్వర్లు, బి.సుబ్బా రావు, మర్రి సీతారామయ్య, బోగిసుబ్రహ్మణ్యం, తాడిబో యిన రామారావు, దేశబోయిన కోటేశ్వరరావు పాల్గొన్నారు.

**ప్రత్తిపాడు :** మండల కేంద్రంలో సిఐటియు పతాకావిష్కరణ నాయకులు కె జ్యోతి చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు ప్రసంగించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, సిఐటియు మండల నాయకులు ధనలక్ష్మి,సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-తాడేపల్లి:** తాడేపల్లి పట్టణంలో కృష్ణనగర్ పంచాయతీ కార్యాలయం, ప్రకాష్‌నగర్ ప్రజాక్తి కార్యాలయం, తాడేపల్లి అమరారెడ్డి స్థూపం వద్ద, సుందరయ్యగనర్ బత్తులరాజు భవనం వద్ద గల సిఐటియు పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం జీవో నెం1 కాపీలను దహనం చేశారు. ప్రకాష్‌నగర్‌లోని సిఐటియు కార్యాలయం వద్ద పతాకాన్ని వేముల దుర్గారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఎ.శౌరిబర్తులం, యేషయ్య, దుర్గారావు, నరసింహారావు, ఎన్‌కె అత్తర్, కమల, మంగమ్మ, గురవమ్మ, హసీనా, బుజ్జమ్మ, బి.సత్యం, తదితరులు పాల్గొన్నారు. ఉండవల్లి సుందరయ్య చౌక్‌లో సిఐటియు పతాకాన్ని రాజధాని పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు కుశలరావు ఆవిష్కరించారు. సిఐటియు నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరావు, ఈమని రామారావు మాట్లాడారు. పెనుమాకలో సిఐటియు జెండాను రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం కార్యదర్శి రాచూరి వేణు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి, రైతు సంఘం రాజధాని డివిజన్ నాయకులు పీరూసాహెబ్, గురవయ్య, కోట శ్వరమ్మ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, బాలస్వామి పాల్గొన్నారు.

జిఒ రద్దు చేయాలని గుంటూరులో ప్ల కార్డులు ప్రదర్శిస్తున్న మున్సిపల్ వర్కర్లు

మంగళగిరిలో

ఎర్రబాలెంలో

నిడమర్రులో

ప్రత్తిపాడులో

మేడికొండూరులో

పొన్నూరులో

పెదనందిపాడులో

ఫిరంగిపురంలో

తాడికొండలో

తుళ్లూరులో

ఉండవల్లిలో

తాడేపల్లిలో

**పొన్నూరు రూరల్ :** పొన్నూరులోని సిఐటియు కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు నిమ్మకూరు రమేష్ బాబు, మంగమ్మ , భూషమ్మ, అనురాధ, సుబ్బాయమ్మ, విజయలక్ష్మి,లక్ష్మి, ఆంజనేయులు నాగరాజు పాల్గొన్నారు.

## ఉత్తేజంగా సాగుతున్న పోటీలు

**ప్రజాశక్తి-తాడేపల్లి:** తాడేపల్లి సుందరయ్యనగర్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆటల పోటీలు అత్యంత ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. మహిళలు పెద్దఎత్తున ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. షార్ట్‌పుట్, తాడుఆట తదితర పోటీల్లో తమ ప్రతిభ కనబరిచారు. పోటీలను కె.ఉషా రాణి, పి.గిరిజ, గోవిం దమ్మ, బేబి పర్యవేక్షిస్తున్నారు.

జిఎంసి ఆధ్వర్యంలో

## నేటి నుండి సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 11వ తేదీ నుండి 16వ తేదీ వరకూ సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు నగర మేయర్ కావటి శివనాగనోహర్‌నాయుడు తెలిపారు. మంగళవారం వేడుకలు నిర్వహించనున్న ఎన్‌టిఆర్ స్టేడియం ప్రాంగణాన్ని మేయర్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, నగర కమిషనర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ తదితరులు కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. గత రెండేళ్లుగా కోవిడ్ వల్ల సంక్రాంతి సంబరాలు నిర్వహించలేదని, ఈ ఏడాది ఘనంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సంబరాల్లో భాగంగా ప్రతి రోజు ఉదయం ఆటల పోటీలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, జబర్దస్త్ బృందం స్కిట్‌లు, ప్రముఖ గాయకుల గానామృతం ఉంటాయని తెలిపారు. 11, 12 తేదీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. 13 నుండి బోగిపళ్ళు, భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, ముగ్గుల పోటీలు, కూచిపూడి నాట్య పోటీలు, 16 సాయంత్రం పోటీల్లో గెలిచిన వారికి బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు, కార్పొరేటర్ గోపి శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కష్ణయ్య, ఎస్.ఈ. భాస్కర్, సిఎంఓహెచ్ డాక్టర్ విజయలక్ష్మి, ఎంహెచ్‌ఓ భాను ప్రకాష్, డిప్యూటీ సిటీ ప్లానర్ కోటయ్య, ఈ.ఈ. సుందర్రామిరెడ్డి పాల్గొన్నారు.

## ఎఆర్ విభాగానికి రన్నర్స్ కప్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు జిల్లా ఆఫీసర్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 7,8 తేదీల్లో నిర్వహించిన దక్షిణాది రాష్ట్రాల సీనియర్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పోలీస్ శాఖ నుంచి గుంటూరు ఎఆర్ విభాగం అదనపు ఎస్‌పి కోటేశ్వరరావు, పాల్ మనోహర్ రన్నర్స్ కప్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా బహుమతి ప్రధానానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్, విజయవాడ డిసిపి విశాల్ గున్నీ సతీమణి నీహా గున్ని గారు రన్నర్స్ కప్ బహుమతి అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి ఆరిఫ్ హఫీజ్, ఎఆర్ అదనపు ఎస్‌పి కోటేశ్వరరావును అభినందించారు.

## వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి : అప్పిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వ్యాపారుల ప్రయోజనాల పరిరక్షణకు కృషి చేస్తామని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి పేర్కొన్నారు. మిర్చియార్డులోని ది గుంటూరు చిల్లీస్ మర్చంట్స్ అసోసియేషన్ దిగుమతి సంఘానికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గం మంగళవారం బృందావన్ గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన వారిని ప్రత్యేకంగా అభినందించి శాలువాలతో సత్కరించారు. అప్పిరెడ్డి మాట్లాడుతూ మిర్చియార్డులో దిగుమతి సంఘం కార్యవర్గం సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం ద్వారా పరిష్కరిస్తానని తెలిపారు. రైతులు, వ్యాపారులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.

**12న ప్రమాణ స్వీకారం**

గుంటూరు చిల్లీస్ మర్చంట్స్ అసోసియేషన్ దిగుమతి సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఈనెల 12వ తేదీన మిర్చియార్డులోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ మండపంలో జరుగుతుందని సంఘ నాయకులు తెలిపారు.అప్పిరెడ్డిని కలిసిన వారిలో దిగుమతి సంఘం మాజీ అధ్యక్షుడు కుర్రి సాంబిరెడ్డి, నూతన అధ్యక్షుడు లేళ్ళ అప్పిరెడ్డి, ఉపాధ్యక్షుడు తుమ్మలపల్లి రామారావు, కార్యదర్శి దాది నరేంద్ర బాబు, సహాయ కార్యదర్శి షేక్ కరీముల్లా, కోశాధికారి కర్పూరపు కోటేశ్వరరావు, కే మార్క్ శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

## 10 రోజుల్లో 19 మందికి కుక్కకాటు

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని వివిధ గ్రామాల్లో వీధి కుక్కలు హడలెత్తిస్తున్నాయని. 10 రోజుల్లో 19 మంది కుక్క కాటుకు గురవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. కుక్కలు రాత్రివేళల్లో పాదచారుల వెంటబడి కరుస్తున్నాయని, రాత్రిపూట ట్యూషన్లుకు వెళ్లి వస్తున్న విద్యార్థులు భయభయంగా వెళ్లి రావాల్సి వస్తోందని తల్లిదండ్రులు వాపోతున్నారు. కుక్కల నియంత్రణకు అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా కుక్కకాటుకు గురైనవారికి ఇచ్చే యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉందని వైద్యాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి తెలిపారు. కుక్క కాటు తీవ్రంగా ఉంటే హిమోగ్లోబిన్ ఎక్కించాల్సి ఉందని తెలిపారు.

మోడల్ టెస్ట్ పేపర్లను అందజేస్తున్న డాక్టర్ యడవల్లి శ్రీనివాస్ శర్మ

## విద్యార్థినులకు యుటిఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్లు

ప్రజాశక్తి-ఈపూరు

చదువుతో పేదరికాన్ని జయించవచ్చని వినుకొండ విశ్వసాయి జూనియర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస్‌శర్మ అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ రూపొందించిన మోడల్ టెస్ట్ పేపర్స్ మంగళవారం పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ పప్పుల జ్యోతి, ఉపాధ్యాయినులు కె.అరుణ, బి.విజయకుమారి, పి.సుధారాణి, బి.ఉదయలక్ష్మి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం చేస్తున్న ప్రిన్సిపాల్

## పరీక్ష ఫీజు సెలవుల్లోనూ చెల్లించొచ్చు

ప్రజాశక్తి - వినుకొండ

సంక్రాంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి 3 స్థానాల్లో నిలిచిన వారికి బముమతులను ప్రిన్సిపాల్ టి.ప్రభాకర్‌రావు, అధ్యాపకులు అందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలకు ఈనెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకూ సెలవులని, ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఎవరైనా పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటే సెలవుల్లోనూ చెల్లించొచ్చని చెప్పారు.

## పనులు, పథకాలపై ఎంపిడిఒ సమీక్ష

ప్రజాశక్తి - అమరావతి

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ఉగాది నాటికి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని పంచాయతీ కార్యదర్శులను

ఎంపిడిఒ పి.మాధురి ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై మండలంలోని 16 పంచాయతీల కార్యదర్శులతో ఎంపిడిఒ తన కార్యాలయంలో మంగళవారం సమీక్షించారు.

# క్షయ బాధితులకు పౌష్టికాహారం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

- ఒక్కో కిట్టు రూ.700
- ఆరు నెలలపాటు సరఫరా
- పలువుర్ని దత్తత తీసుకున్న మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, స్వచ్ఛంద సంస్థలు
- సమీక్షలో పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్

నిక్షయమిత్ర పథకం ద్వారా టీబీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న పౌష్టికాహార కిట్లను 3 వారాల్లో జిల్లా వ్యాప్తంగా అందజేయాలని సంబంధిత అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. జాతీయ టీబీ ఎలిమినేషన్ ప్రోగ్రాం కింద ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభయాన్ ద్వారా జిల్లాలో చేపట్టిన నిక్షయమిత్ర కార్యక్రమంపై కలెక్టరేట్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పందన హాలులో మంగళవారం సమీక్షించారు. ప్రతి ఒక్క వ్యాధిగ్రస్తునికి ఆరు నెలల పాటు పౌష్టికాహార కిట్లను అందించాల్సి ఉంటుందని, ఇందుకోసం దాతలు, ఉద్యోగుల నుండి రూ.24 లక్షల వరకు సమీకరించామని తెలిపారు. రాష్ట్రంలోనే ఇంత మొత్తం నిధులు సేకరించిన జిల్లా పల్నాడు జిల్లా మాత్రమేనన్నారు. ఒక్కో కిట్టు రూ.700 అని, ఇందులో కిలో వేరుశనగ పప్పు, కిలో కందిపప్పు, గోధుమపిండి, రాగి పిండి, శనగలు, బెల్లం అరకిలో చొప్పున, వంట నూనె, బియ్యం ఉంటాయని వివరించారు. వీటిని పేషెంట్లకు అందజేసేందుకు రవాణా సదుపాయాన్నీ ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. ఈనెల మూడో వారంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజిని, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమక్షంలో కిట్లు అందజేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మంత్రి అంబటి రాంబాబు 50 మందిని, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వంద మందిని, నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి 50 మందిని, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు 50 మందిని, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి 50 మందిని దత్తత తీసుకున్నారని చెప్పారు. అసిస్ట్ ఇండియా, రోటరీ క్లబ్, రెడ్ క్రాస్, జీకేఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ వంటి చంద్ర సేవా సంస్థలు కూడా పలువురిని దత్తత తీసుకొవడానికి ముందుకొచ్చాయని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ శోభారాణి, జిల్లా టీబీ అధికారి డాక్టర్ పద్మావతి, డిసిహెచ్ఎస్ రంగారావు, డిఆర్‌డిఎ పీడీ బాలునాయక్, జిల్లా సరఫరాలాధికారి మోహన్‌బాబు, సివిస్ సప్లయీస్ డిఎం వరలక్ష్మి, ఏపీ ఎంఐడిసి అధికారి సిహెచ్ ఆంజనేయులు పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్

## ఉగాది నాటికి 500 ఇళ్లు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణ పరిధిలో వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ పీడీ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కమిషనర్ ఇవి రమణబాబులతో మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సమీక్షించారు. పట్టణంలో 21 లేఅవుట్లలో 5 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వగా 4,176 మందికి ఇళ్లు కేటాయించినట్లు చెప్పారు. ఉగాది నాటికి 500 ఇళ్లు పూర్తి చేసి ప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు.

### క్రికెట్ టోర్నీ ప్రారంభం

వైసిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక ఎస్‌కెబిఆర్ ప్రభుత్వ కాలేజి గ్రౌండ్‌లో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ చైర్మన్ తురకా కిషోర్, కౌన్సిలర్లు కె.దుర్గారావు, వి.కల్యాణి పాల్గొన్నారు.

## అనిల్ కుటుంబానికి బీసీ సంఘాల సాయం

ప్రజాశక్తి - సత్తెనపల్లి

పట్టణంలోని వినాయక హోటల్ అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలో పని చేస్తూ ప్రాణాలు కోల్పోయిన తురక అనిల్ కుటుంబాన్ని బీసీ సంఘాలు మంగళవారం పరామర్శించాయి. అనిల్ చిత్రపటానికి నాయకులు పూలమాలలేసి నివాళులర్పించిమాట్లాడుతూ ఒక్కగానొక్క కుమారుణ్ణి ఆ కుటుంబం కోల్పోయిందని, ప్రభుత్వ పరంగా వారికి రావాల్సిన సాయాన్ని త్వరగా అందించాలని కోరారు. మృతుని తల్లిదండ్రులు గంగమ్మ, పర్లయ్యకు రూ.10 వేలను అందించారు. పి.హరేకృష్ణ, బి.సాంబశివరావు, టి.శివరామకృష్ణ, ఎం.నాగేశ్వరరావు, కె.మల్లేశ్వరరావు, సిహెచ్.అనిల్, ఎ.ప్రహ్లాద, చిన్నషరీఫ్ పాల్గొన్నారు.

## మిర్చిలో సస్యరక్షణపై శాస్త్రవేత్తల అవగాహన

ప్రజాశక్తి - వినుకొండ

మిర్చి సాగులో చేసట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈ మేరకు బొల్లాపల్లి మండలం మేళ్లవాగులో పొలాలను జిల్లా ఉద్యాన శాఖాధికారి బిజె.బెన్నీతో కలిసి కేంద్రీయ సమగ్ర సత్సరక్షణ కేంద్రం విజయవాడ నుండి శాస్త్రవేత్తలు డాక్టర్ ఒ.వీరబాబు, దక్షిణామూర్తి, సురేష్ మంగళవారం పరిశీలించారు. శాస్త్రవేత్త డాక్టర్ వీరబాబు మాట్లాడుతూ వేరుకుళ్లు తెగులు నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి మొదుల్లను బాగా తడిపితే మొక్కలను కాపాడుకోవచ్చని తెలిపారు. కాయకుళ్లు తెగులు/కొమ్మ ఎండు తెగులు నివారణకు టెప్యోన్ జోల్ 50 డబ్ల్యు జి 80 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేయాలని వివరించారు. బ్యాక్టీరియల్ ఆకుమచ్చ తెగులు నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు, ప్లాంటమైసిన్ 1 గ్రాము ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. అధిక వర్షాల తర్వాత మిరప మొక్కలు సాధారణంగా భూమి నుంచి పోషకాలు గ్రహించడంలో ఇబ్బందులు ఏర్పడతాయని, ఈ పోషకలోప సవరణకు పైపాటుగా 19-19-19, ఫార్ములా-4, ఫార్ములా-6, మెగ్నీషియం సల్ఫేట్‌ను పిచికారి చేసుకోవాలని సూచించారు. చీడ పురుగుల నివారణపై శాస్త్రవేత్త డాక్టర్ దక్షణామూర్తి వివరిస్తూ తెల్ల నల్లి నివారణకు డైఫెన్థయురాన్ 1.25 గ్రాములు లేదా స్పైరోమైసిఫెన్ 1 మిల్లీ లీటరు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. తెల్ల దోమ నివారణకు ఎకరానికి 20 చొప్పున పసుపు రంగు జిగురు అట్టలను పొలంలో అమర్చాలన్నారు. ఎసిటామిప్రిడ్ 0.2 గ్రాములు లేదా థాయోమిథాగ్సం 0.4 గ్రాములు లేదా స్పైరోమైసిఫెన్ 1 మిల్లీ లీటరును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని వివరించారు. తామర పురుగు నివారణకు సైయాన్ట్రనిలిప్రోల్ 240 మిల్లీలీటరును ఎకరానికి లేదా ఇమిడా క్లో ప్రిడ్ 50 గ్రాములు ఒక ఎకరానికి పిచ్చికారి చేయాలని, తెల్ల దోమని నివారిస్తే వైరస్ తెగులు ఉధృతిని అరికొట్టొచ్చని వివరించారు. కార్యక్రమంలో షేక్ నబి రసూల్, ఎంపిటిసి బి.కృష్ణరెడ్డి, ఎం.అంజయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

## మద్య నిషేధంపై మాట తప్పిన ప్రభుత్వం

ప్రజాశక్తి - పెదకూరపాడు

ప్రజలకు వైసిపి ఇచ్చిన హామీలు నీటి మీద రాతలయ్యాయని తెలుగు మహిళ నాయకులు విమర్శించారు. మండలంలోని తాళ్లూరులో మంగళవారం నిర్వహించిన మాటామంతి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మద్య నిషేధంపై ప్రభుత్వం మాట తప్పిందని, సొంత మద్యం బ్రాండ్లు తయారుచేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతోందని అన్నారు. కార్యక్రమంలో ఎస్.కృష్ణకుమారి, షేక్ ముంతాజ్, ఎన్.ఈశ్వరి, కె.సుజాత, కె.పద్మలత, జె.పుష్పలత పాల్గొన్నారు.

## విద్యతో ఉన్నత స్థాయికి

ప్రజాశక్తి - పెదకూరపాడు

విద్య ఉన్నత స్థితికి చేరుస్తుందని ఎన్నారై మాగులూరి భానుప్రకాష్ అన్నారు. నియోజవకర్గ కేంద్రమైన పెదకూరపాడులటోని కాకాతీయ హైస్కూల్‌లో మంగళవారం ఆయన ముఖాముఖి, ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మంపాడుకు చెందిన రాధాకృష్ణకు, బలుసుపాడుకు చెందిన నవ్యశ్రీకు ఉపకార వేతనం అందజేశారు. కార్యక్రమంలో కాకతీయ విద్యాసంస్థల నిర్వాహకులు శీలంనేని సాంబశివరావు, లలితబాబు పాల్గొన్నారు.

## ఏడాదిన్నరగా పెండింగ్‌లో సరండర్ లీవ్ నగదు

ప్రజాశక్తి - చిలకలూరిపేట : ఉపాధ్యాయులకు ఏడాదిన్నరగా పెండింగ్‌లో ఉంచిన సరండర్ లీవ్ నగదును జమ చేయాలని ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం సమావేశం స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతినెలా జీతం, పెండింగ్ డిఎలు, సకాలంలో పిఆర్‌సి అమలు తదితర హామీలను ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చారని గుర్తు చేశారు. పిఆర్‌సి బకాయిలు ఇంకా ఇవ్వలేదన్నారు. రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్ కె.కోటేశ్వరరావు మాట్లాడుతూ నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న ఎపిపిఎల్‌ఐ లోన్స్, ఫైనల్ పేమెంట్లు మంజూరు చేయాలని, మెడికల్ బిల్లుల మంజూరులో తీవ్ర జాప్యాన్ని నివారించాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వి.అక్కయ్య, పట్టణ, మండల అధ్యక్షులు ఎం.కోటేశ్వరరావు, పఠాన్ అజ్మీర్‌అలీఖాన్, సీనియర్ నాయకులు సిహెచ్.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## రేపు లైన్స్‌క్లబ్ ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - మాచర్ల : స్థానిక పిడబ్ల్యుడి కాలనీ యందలి రింగ్ స్తంభం వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను గురువారం నిర్వహిస్తామని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి విడేల శ్రీనివాసరావు, షేక్ సికిందర్‌బాషా, కె.అంకాప్రకాష్ మంగళవారం తెలిపారు. విజేతలకు వెట్ మిక్స్ గ్రైండర్, మిక్సీ, పప్పు కుక్కర్ తదితర బహుమతులతోపాటు పాల్గొన్న అందరికీ కన్సోలేషన్ బహుమతులు ఇస్తామని తెలిపారు.

యనమదల లో లబ్ధిదారులతో మాట్లాడుతున్న పాశం రామారావు

అన్నారంలో జగనన్న ఇళ్ల స్థలాలలో 20 అడుగుల మేర పెరిగిన అడవి తుమ్మ చెట్లు

దుగ్గిరాలలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

# సిపిఎం బృందాలకు సమస్యల ఏకరువు

- లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలి
- సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్

**ప్రజాశక్తి - ప్రత్తిపాడు**

జగనన్న కాలనీలలో ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.ఐదు లక్షలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. మంగళవారం ప్రతిపాడు మండల పరిధిలోని నడిం పాలెం, యనమదల జగనన్న కాలనీలను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు కాలనీలు జనవాసానికి దూరంగా ఉన్నాయని, ఇల్లు నిర్మించుకోవాలంటే లబ్ధిదారులు ముందుకు రావడం లేదని కాలనీలో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం కూడా ఒక కారణమని తెలిపారు. ఇళ్ల నిర్మాణానికి మెటీరియల్ బాడుగలు కూడా ఎక్కువగా తీసుకుంటున్నారని తద్వారా ఒక్కో ఇంటికి రూ. 12 లక్షల వరకు అవుతుందని ప్రభుత్వం ఇచ్చే రూ.1,80,000 బేస్మెంట్ వరకు మాత్రమే వస్తున్నాయని తమ పరిశీలలనో లబ్ధిదారులు తెలిపారని చెప్పారు. చాలామంది బేస్మెంట్ వరకు వేసి ఇల్లు పూర్తిగా నిర్మించుకోక అలా వదిలేసారని అన్నారు. సిపిఎం జిల్లా నాయకులు బి. లక్ష్మణరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఇసుక కొరత వలన పనులు లేకపోతున్నారని దాదాపు కార్మికులకు ఇళ్లస్థలాలు వచ్చినప్పటికీ పనులు లేక అప్పు చేయాల్సి కొంతమంది కట్టుకుంటుంటే కొంతమంది ఇంటి స్థలం వచ్చినా ఇల్లు కట్టుకోలేక అద్దె నివాసం ఉంటున్నారని సొంతింటి కలగానే మిగిలిపోయిందని ఆయన అన్నారు.

**లోతట్టు ప్రాంతంలో మేరువ తోలాలని విన్నపం**

**పెదనందిపాడు :** సిపిఎం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా జగనన్న కాలనీలు, స్థానిక సమస్యలపై సర్వేను మంగళవారం అన్నారం, పాలపర్రు గ్రామాల్లో చేపట్టామని సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు తెలియజేశారు. అన్నారంలో జగనన్న ఇళ్ల స్థలాలు 50 మందికి ఇచ్చారని, అవి పూర్తిగా లోతట్టు ప్రాంతంలో ఇచ్చినట్లు లబ్ధిదారులు తెలిపారని చెప్పారు. ఆరు అడుగులు మెరక తోలితేగాని అవి ఇల్లు నిర్మించుకోవడానికి పనికిరావని అన్నారు. ఈ స్థలాలలో 20 అడుగుల మేర అడవి తుమ్మచెట్టులు పెరిగాయని గ్రామస్తులు తెలిపారు. ఎస్సీ కాలనీ మెయిన్ రోడ్డులో చెత్త వేయడం వల్ల దుర్వాసన, విషపు పురుగులు చేరటం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు తెలియ జేశారని చెప్పారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీ సమస్య కూడా అపరిష్కృతంగా ఉందన్నారు. ఈ సమస్యలు ఇలాగే కొనసాగినట్లయితే రాబోయే ఎన్నికలను బహిష్కరిస్తామని ఎస్సీ కాలనీవాసుల తీవ్ర ఆవేదనతో తెలిపారు. పాలపర్రు గ్రామంలో జగనన్న కాలనీలో 30 ప్లాట్లు ఇచ్చారని మౌలిక వసతులు ఏమి కల్పించక పోవడం వల్ల పిచ్చి మొక్కలు, ముళ్ళ చెట్లు పెరిగాయని తెలిపారు. గతంలో ప్రభుత్వం నివాస స్థలాల కింద 3 సెంట్లు ఇచ్చిన లబ్ధిదారులకు, ఇల్లు కట్టలేదన్న కారణంతో వెనక్కి తీసుకొని ఒకటిన్నర సెంట్లు చొప్పున మళ్లీ పంపిణీ చేశారని గ్రామస్తులు వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రెండు సెంట్లు చొప్పున 70 మంది లబ్ధిదారులకు ఇచ్చారని, అవి కూడా లబ్ధిదారులు కట్టే స్తోమత లేక ఖాళీగా ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. పాలపర్రు దళితవాడలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, తాగునీటి చెరువు చుట్టూ కంచె బాగు చేయించాలని, హిందూ స్మశాన వాటికలో మృత దేహాలను కాల్చే పొయ్యికి మరమ్మతులు చేయించాలని ప్రజలు సిపిఎం నాయకులకు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జంపని రామారావు, చుక్కా యానాదులు, డి. శ్రీను, కె వెంకట శివరావు పాల్గొన్నారు.

**ఇళ్లు కట్టకుంటే స్థలం తీసుకుంటామంటున్నారు..**

**దుగ్గిరాల:** దుగ్గిరాల మండలంలో తుమ్మపూడి, చిలువూరు గ్రామాలలో జగనన్న కాలనీల్లో సర్వే చేసిన సిపిఎం బృందానికి ప్రజలు అనేక సమస్యలను తెలియజేశారు. తుమ్మపూడి గ్రామంలో 80 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వగా వారిలో కేవలం 13 మంది మాత్రమే నిర్మాణాలు పూర్తిచేశారని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని ఎక్కువ బేస్మెంట్ వరకు నిర్మించి ఆపి వేశారని తమ దృష్టికి వచ్చినట్లు నాయకులు తెలిపారు. చిలువూరులో 409 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వగా వీరిలో 140 మంది ప్రారంభించారని కేవలం 6 మాత్రమే పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగాయని తెలిపారు. కేఆర్ కొండూరులో ఇచ్చిన 206 మంది దూర ప్రాంతం వెళ్ళటానికి ఇష్టపడడం లేదని తమ గ్రామంలోని ఇల్లా స్థలాలు కేటాయించాలని వారు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే 1,80,000 ఏమాత్రం సాలటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు మీరు ఇల్లు నిర్మాణం చేసుకోకపోతే స్థలం వెనక్కి తీసుకుంటామని ఒత్తిడి చేశారని దీంతో ఐదు, 10 రూపాయల వడ్డీలకు అప్పులు తీసుకొచ్చి ఇల్ల నిర్మాణం చేపట్టామని మరింత అప్పులపాలయ్యామని తెలిపారు. ఇప్పటికే ఐరన్, ఇసుక, సిమెంటు ,ఇటుక రేట్లు విపరీతంగా పెరిగాయని దీంతో ఇళ్ల నిర్మాణం చేపట్టడం కష్టంగా ఉందని తెలిపారు. కనీసం రూ. ఐదు లక్షలలైనా ఇస్తే తప్ప నిర్మాణం పూర్తి చేయలేమని వారు తెలిపారు . ముఖ్యంగా రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. రోడ్లు లేకపోవడం వల్ల ఇంటి నిర్మాణం కోసం తెచ్చుకునే సామాగ్రిని తెచ్చుకోవడం కష్టంగా ఉందని దీనికోసం ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుందని తెలిపారు. చిలువూరు గ్రామంలో ప్రజలను సమస్యలను అడగగా 2021 వ సంవత్సరంలో జగనన్న సంపూర్ణ గృహ నిర్మాణహక్కు పథకం కింద రుణ విముక్త దృవీకరణ పత్రం పొందటానికి 28 మంది ఆన్లైన్లో డబ్బులు చెల్లించారని వారికి ఇంతవరకు ధ్రువీకరణ పత్రం అందజేయలేదని వెంటనే మా సమస్య పరిష్కరించాలని సిపిఎం బృందం దష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ట వంతంగా ప్రారంభించిన జగనన్న కాలనీలకు ప్రభుత్వం ఇచ్చే రూ.1,80,000 చాలక నిర్మాణం చేపట్టలేదని ఇప్పటికైనా ఇది పరిశీలించి రూ.5 లక్షలు ఇంటి నిర్మాణాన్ని కేటాయించాలని లేనిచో ప్రభుత్వం కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం దుగ్గిరాల మండల కార్యదర్శి జెట్టి బాలరాజు, నాయకులు ఎం .నాగమల్లేశ్వరరావు, టి ప్రబాకరావు, సిహెచ్ ముత్తయ్య యల్. హదయరాజు తదితరులు పాల్గొన్నారు.

## 154 మందికి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

**ప్రజాశక్తి -దుగ్గిరాల**

ముందుగా వైద్య పరీక్షలు చేయించుకుని అప్రమత్తంగా ఉన్నట్లయితే క్యాన్సర్ను నివారించుకోవచ్చునని సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.మంగళవారం స్థానిక జంపాల వారి కళ్యాణం మండపంలో గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ దోస్త్ ఆధ్వర్యంలో ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు,గుండె జబ్బులకు సంబంధించిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. వైద్యశిబిరంలో కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు 154 మంది, గుండె జబ్బుల పరీక్షలకు 175 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నన్నపనేని నాగేశ్వరావు, కొత్త సుబ్రహ్మణ్యం, డాక్టర్ రవికిరణ్ జడ్పిటిసి ఎం. అరుణ, దోస్త్ అధ్యక్షులు ఎం. గాంధీ, కె. క్రాంతికుమార్, గద్దె వాసు,వి.శ్రీకష్ణ ప్రసాద్ జె. కృష్ణారావు, గద్దె రవీంద్ర, జె. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయెుద్దు

**ప్రజాశక్తి - తెనాలి**

కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయెుద్దని, ప్రతి ఆరు నెలలకు కంటి పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ ఎం.అఖిల చెప్పారు. విజయవాడకు చెందిన మ్యాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కొత్తపేట పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో ఉద్యోగులకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అఖిల మాట్లాడుతూ బిపి, షుగర్, థైరాయిడ్ తదితర దీర్ఘకాలిక వ్యాధులున్న వారు కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. విజయవాడ బందర్ రోడ్లోని తమ వైద్యశాలలో అనుభవజ్ఞులైన కంటి శస్త్ర చికిత్స నిపుణులు ఉన్నారన్నారు. కాటరాక్ట్, రెటీనా పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే ఈహెచ్ఎస్, ఆరోగ్యశ్రీ సదుపాయం కూడా ఉందన్నారు. శిబిరంలో క్యాంప్ కో-ఆర్డినేటర్ రాంబాబు, ఎన్.ఉషారాణి, టెక్నీషియన్ శంకర్రావు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ కమ్యూనిటీ హాలును పూర్తి చేయాలి

**ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్**

ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి దళితవాడలో రూ.1.20కోట్ల నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాలు ను త్వరగా పూర్తిచేయాలని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి మున్సిపల్ అధికారులను కోరారు. మంగళవారం ఎస్సీ కమ్యూనిటీ హాల్ను వైసీపీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ నాయకులు మిరియాల రాంబాబు, అమరా నాగయ్య, నల్లపు డేవిడ్, బిరుదు గడ్డ విజయేందర్ రావు, దొంతి రెడ్డి తిరుమలరెడ్డి, చాగంటి వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

## జీయర్ ఆశ్రమం వద్ద బందోబస్తు

**ప్రజాశక్తి-తాడేపల్లి:** వివిధ దళిత సంఘాలు మంగళవారం సీతానగరంలోని చిన్నజీయర్ స్వామి ఆశ్రమాన్ని ముట్టడిస్తామని పిలుపునిచ్చిన నేపథ్యంలో తాడేపల్లి సిఐ సాంబశివరావు ఆ ప్రాంతంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అటుగా వెళ్తున్న ప్రతిఒక్కరినీ సోదాలు చేసి పంపించారు. ఈ సందర్భంగా జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు నిర్వాహకులు వెంకటాచార్యులు మాట్లాడుతూ ఇటీవల దేవాలయాలపై దాడులు చేస్తామంటూ హెచ్చరికలు చేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటివి తగవని చెప్పారు. ఎవరికి నచ్చిన విధంగా వారు సంతోషంగా బతకవచ్చని సూచించారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రజాశక్తి -పొన్నూరు రూరల్**

రోటరీ క్లబ్ పొన్నూరు వారు రోటరీ గవర్నర్ విజిట్ సందర్భంగా మంగళవారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మండల పరిధిలోని కసుకర్రు లోని అమ్మ సేవా నిలయంలో అనాధలకు రోటరీ గవర్నర్ టి. రాజశేఖర్ చేతుల మీదుగా రూ 10వేల విలువగల నిత్యావసరాల సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు ఆంటోనీ స్వామిని ఆయన అభినందిచి వారి సేవలను కొనియాడారు. రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్ష కార్యదర్శులు బి రామారావు ,శ్రీనివాసరావు, సీనియర్ సభ్యులు పి.రవీంద్రనాథ్, బి.వి. చౌదరి, ఎన్ మేఘనాథ్, బాలకృష్ణ, ఎస్ రమేష్, వి.వెంకటేశ్వరరావు, తోట భాను, జి. రాధాకృష్ణ, రామచంద్రరావు పాల్గొన్నారు.

## రాజధాని అమరావతి సాధనే లక్ష్యం

**ప్రజాశక్తి - తుళ్లూరు**

అమరావతి రాజధాని సాధనే లక్ష్యమని ప్రభుత్వం దిగివచ్చేవరకు ఉద్యమాన్ని కొనసాగించి తీరుతామని రైతులు స్పష్టం చేశారు. రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ రైతులు ,మహిళలు, వ్యవసాయ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారంతో 1120వ రోజుకు చేరాయి.తుళ్లూరు,పెద పరిమి,వెలగపూడి, వెంకటపాలెం,నెక్కల్లు తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి. అమరావతి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించారు.

## కృష్ణానదిలో చేప పిల్లలు విడుదల

**ప్రజాశక్తి-తాడేపల్లి**

మత్స్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణానది ఎగువున 8 లక్షల చేప పిల్లలను స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, కలెక్టర్ వేణుగోపాలరెడ్డి వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల జీవనోపాధి పెంపుదలకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని హామీనిచ్చారు. అనంతరం మత్స్యకారులకు సబ్సిడీపై ద్విచక్ర వాహనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శి ఇ.డేవిడ్రాజు, పట్టణ అధ్యక్షులు వేణుగోపాలసోమిరెడ్డి, నాగమల్లేశ్వరరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

చేప పిల్లలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే ఆర్కే మత్స్యకారులకు వాహనాలు అందజేస్తున్న కలెక్టర్

## ఉండవల్లిలో అభివృద్ధి పనులు పరిశీలన

**ప్రజాశక్తి-తాడేపల్లి**

ఉండవల్లి గ్రామానికి పూర్తిస్థాయిలో తాగునీరు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ఉండవల్లిలో అభివృద్ధి పనులను పరిశీలించి మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.కోటితో గ్రామంలో మూడు చోట్ల 3 ఎంఎల్డి వాటర్ట్యాంకులు మొత్తం తొమ్మిది ఎంఎల్డి ప్రెషర్ శాండ్ ఫిల్టర్ ద్వారా రెండు పూటలా తాగునీరు అందించనున్నట్లు చెప్పారు. గ్రామ ప్రజలతో పాటు ఈ ప్రాంతంలో నిర్మాణం అయిన బహుళ అంతస్తుల భవనాలకు కూడా తాగునీరు అందిస్తామని హామీనిచ్చారు. పది రోజుల్లో పనులు పూర్తి చేసి ప్రజల తాగునీటి అవసరాలను తీరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ కృష్ణారెడ్డి, ఎఇ కిషోర్రెడ్డి, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఊళ్లకు వెళ్లే వారు సమాచారం ఇవ్వండి

**ప్రజాశక్తి-తాడేపల్లి**

సంక్రాంతి సెలవుల నేపథ్యంలో తమ సొంత ఊళ్లకు వెళ్లే వారు ముందస్తుగా పోలీసులకు సమాచారం అందించాలని తాడేపల్లి సిఐ శేషగిరిరావు, సాంబశివరావు ఓ ప్రకటనలో తెలిపారు. ముందస్తు తమకు సమాచారం ఇస్తే ఎల్హెచ్ఎంస్ సిస్టమ్ ద్వారా సిపి కెమెరాలు ఆయా నివాసాలకు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆ ప్రాంతంపై రాత్రి వేళ గస్తీ కూడా నిర్వహిస్తామని చెప్పారు. అంతేకాకుండా బీట్ పోలీసులను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలందరూ లాకెడ్ హౌస్ సిస్టమ్ మానిటరింగ్ (ఎల్హెచ్ఎంస్) ఉపయోగించుకోవాలని చెప్పారు.

## వివిఐటి అధ్యాపకురాలికి పిహెచ్‌డి

ప్రజాశక్తి- తెనాలి : వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల అధ్యాపకురాలు పూజారి జీవనజ్యోతి డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీవనజ్యోతిని వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అభినందించారు. ఆయన మాట్లాడుతూ 'కంప్యూటర్ సైన్సెస్ లో భిన్నమైన అప్లికేషన్,.' డైనమిక్ వేరియంట్స్ టు ఎవల్యూషనరీ ఆప్టిమైజేషన్ మెథడ్స్ ఫర్ సీక్వెన్స్ అలైన్మెంట్' అంశంపై డాక్టర్ కే కార్తీక్ పవన్ పర్యవేక్షణలో ఆమె నివేదికను సమర్పించారన్నారు. జీవనజ్యోతిని అభినందించిన వారిలో ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి, డైరెక్టర్ వై వి ఎస్ ఎస్ వి ప్రసాదరావు, డీన్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ కే గిరిబాబు, డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ ఎన్ కుమారస్వామి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వేదాంతం రామచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

జీవనజ్యోతిని అభినందిస్తున్న చైర్మన్ విద్యాసాగర్

## పవర్ లిఫ్టింగ్‌లో భరత్ కుమార్‌కు బంగారు పతకం

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి పట్టణానికి చెందిన పి భరత్ కుమార్ పవర్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం సాధించాడు. ఈనెల 9 10 తేదీల్లో కష్ణాజిల్లా ఇబ్రహీంపట్నంలో కష్ణ యూనివర్సిటీ అంతర్ కళాశాల వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్, బాడీ బిల్డింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో మంగళగిరి చెందిన భరత్ కుమార్ 66 కేజీలు విభాగంలో స్పాట్ 230 కేజీ, ఫ్లస్ బెంచ్ 115, డేట్ లిఫ్ట్ 210 కేజీలు మొత్తంగా 555 కేజీల బరువు నెత్తి బంగారు పతకం సాధించినట్లుగా జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి జి పుల్లేశ్వరరావు మంగళవారం తెలిపారు. అదేవిధంగా స్ట్రాంగ్ మెన్ కష్ణ టైటిల్ సాధించినట్లుగా తెలిపారు. విజయాన్ని సాధించిన భరత్ కుమార్‌ను కోచ్ షేక్ సంధాని, క్రీడాకారులు అభినందించారు.

## పతకాలు సాధించిన విద్యార్ధులకు విసి అభినందన

ప్రజాశక్తి - ఎఎన్‌యు :సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల యువజనోత్సవంలో పతకాలు సాధించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ విద్యార్థులను ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ అభినందించారు. వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఈ ప్రోత్సాహంతో భవిష్యత్తులో మరెన్నో పతకాలను సాధించాలని ఆకాంక్షించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుతో వెళ్లిన టీమ్ మేనేజర్లు డాక్టర్ డి.రవిశంకర రెడ్డి, డాక్టర్ కన్యాకుమారిలను సత్కరించారు. విశ్వవిద్యాలయ యువజనోత్సవాల సమన్వయకర్త ఆచార్య కే.సునీత, సహాయక సమన్వయకర్త డాక్టర్ భవనం నాగ కిషోర్ మాట్లాడుతూ పతకాలు సాధించిన విద్యార్థులు ఫిబ్రవరి నెలలో బెంగళూరులోని జైన్ విశ్వవిద్యాలయంలో నిర్వహించే జాతీయ అంతర్ విశ్వవిద్యాలయాల యువజన ఉత్సవాలలో పాల్గొంటారని తెలిపారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఈ. శ్రీనివాసరెడ్డి, ఫార్మసీ కళాశాల అధ్యాపకుడు కే.విజయ్ కిషోర్, ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడు డి వి ఎస్ ఆర్ కే చైతన్య తదితరులు విద్యార్థులను అభినందించారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ఛైర్మన్, సెక్రెటరీ తదితరులు

## సిజిఐ ప్రాంగణ ఎంపికల్లో కిట్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో సిజిఐ ప్రాంగణ ఎంపికల్లో మొత్తం 47 మంది విద్యార్థులకు రూ.4లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ సుబ్బారావు, సెక్రెటరీ కోయి శేఖర్ అభినందించారు. అనుభవం కలిగిన అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని కోయి శేఖర్ తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, కళాశాల ఉపాధి కల్పనాధికారి సిహెచ్.చంద్రశేఖర్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు.

# భూ సర్వేపై సమగ్ర పరిశీలన చేయండి

### పల్నాడు జిల్లా కలెక్టర శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జిల్లాలో జరుగుతున్న జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం సర్వే పై అధికారులు సమగ్ర పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నరసరావుపేట ఎస్ఆర్ శంకర్ హాలులో తహశీల్దార్‌లు, డిటిలతో సమీక్షా సమావేశంలో కలెక్టర్ తగు సూచనలు చేశారు. డ్రోన్ సర్వే, భూమి హద్దు రాళ్ల ఏర్పాటు, రికార్డుల తయారీ, ఆన్‌లైన్‌లో నమోదు, సరిహద్దు సమస్యల పరిష్కారం, భూహక్కు పత్రాల పంపిణీ వంటి పనులు అధికారుల క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. రీ సర్వే విధానంపై తప్పని సరిగా ప్రతీ అధికారికి అవగాహన ఉండాలని ఆదేశించారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని భూ సర్వే వేగవంతం చేయాలని, ఈ పనుల్లో సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్న శాశ్వత హక్కు, భూ రక్ష కార్యక్రమంలో రీ సర్వే, ఇళ్ళ పట్టాల పంపిణి కార్యక్రమం, 22 ఏ కేసుల పరిష్కారం, ఎస్.ఎల్.ఎ. నిర్వహణ,జి ఓ ఎ.ఎం.ఎస్. 197, చుక్కల భూముల సమస్య పరిష్కారం, సాదా బైనామా, మ్యుటేషన్ కార్యనిర్వహణ మరియు సరిచేసే పని విధాన నివేదిక, గత నెలలో భూ సంబంధిత ఆర్జీల తిరస్కరణకు కారణాలు, ఓ.టి.సి, ఓ.ఎల్.సి.ఎం.ఎస్, భూ సేకరణ, స్పందన, బి.హెచ్.పి. ఈ.కే.వై.సి, ఆక్రమణలకు హక్కు కల్పించడం,ఈ ఆఫీసు విధానాలు, ఎన్నికల జాబితా తయారి పనులకు సంబంధించిన అంశాలను వర్క్ షాప్ లో అధికారులందరికీ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, డి.ఆర్.ఒ వినాయకం, పులిచింతల ప్రాజెక్ట్ ప్రత్యేక కలెక్టర్ జి.వసంత బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్ లోతేటి

### పైలెట్ ప్రాజెక్టుగా మేడికొండూరు మండలం

#### 14 గ్రామాల్లో సర్వే పూర్తి కావాలి : జెసి

ప్రజాశక్తి - మేడికొండూరు : మండలంలోని జంగంగుంట్ల పాలెం గ్రామ సచివాలయంలో మంగళవారం రెవెన్యూ అధికారులతో జిల్లా సంయుక్త పాలనాధికారి జి రాజకుమారి సమీక్ష సమావేశం నిర్వహించారు. పైలెట్ ప్రాజెక్టుగా మేడికొండూరు మండలం కావడంతో ఫిబ్రవరి 15వ తారీకు లోపు మండలంలోని 14 గ్రామాలలో భూ సర్వే పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. భూ సర్వేలో భాగంగా నేత్రస్థాయిలో సర్వేయర్లకు, వీఆర్వోలకు, వీఆర్ఏలకు ఎదురవుతున్నటువంటి పలు రకాల సమస్యలను జేసీ దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై పలు రకాల సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కోనేరు రంగారావు కమిటీ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ నాయుడు, తాసిల్దార్ జి కరుణ కుమార్, ఇన్చార్జి ఏడి మల్లికార్జున రావు, మండల సర్వేయర్ సిహెచ్ జాన్ సుందర్ రావు, పలు గ్రామాల వీఆర్వోలు, వీఆర్ఏలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి

ప్రజాశక్తి-గుంటూరు

**నగరంలో పలు విద్యా సంస్థల్లో మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభంగా నిర్వహించారు.చిన్నారుల సాంప్రదాయ వస్త్రధారణతో, రంగవల్లులు, భోగిమంటలతో విద్యా సంస్థల ప్రాంగణాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి.**

**భాష్యం విద్యాసంస్థల్లో..**

భాష్యం విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి. రంగవల్లులను చూడముచ్చటగా తీర్చిదిద్ది వాటి మధ్యలో గొబ్బిమ్మలు పెట్టి పాటలు పాడారు, భోగిమంటలు వేసి సందడి చేశారు. భాష్యం అధినేత భాష్యం రామకృష్ణ విద్యార్థులకు సంక్రాంతి విశిష్టతను వివరించారు. బొమ్మల కొలువు ఏర్పాటు చేసి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు పలు వేషధారణలతో అలరించారు.రామకృష్ణ మెయిన్ క్యాంపస్‌లో చిన్నారులకు భోగిపళ్ళు పోసి ఆశీర్వదించారు.

**విజ్ఞాన్ యూనివర్సిటీలో..**

వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో సంక్రాంతి సంబరాలు కన్నుల పడుగగా నిర్వహించారు. రంగవల్లులు, హరిదాసు సంకీర్తనలు, కోలాటాలతో, సంప్రదాయ వస్త్రధారణతో వర్సిటీ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. గంగిరెద్దుల విన్యాసాలు అలరించాయి. విద్యార్థులు గాలిపటాలు, బెలూన్లు ఎగురవేసి సందడి చేశారు. కార్యక్రమానికి విజ్ఞాన్స్ వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందచేశారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

**మలినేని ఇంజినీరింగ్ కాలేజీలో..**

పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రేన్ వక్కపొడి సిఇఒ గ్రంధి కాంతారావు, డిఎస్‌పి గోలి లక్ష్మయ్య, మ్యూజిక్ డైరెక్టర్ శశిప్రీతమ్, తదితరులు హాజరయ్యారు. హరిదాసులు, గంగిరెద్దుల విన్యాసాలు, ప్రభలు, భోగిమంటలు, బొమ్మల కొలువులు, నవదుర్గలు, విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన గెలుపొందిన వారికి రూ.5వేలు చొప్పున నగదు బహుమతి అందచేశారు.

**అభ్యుదయ కాలేజీలో..**

స్థానిక లక్ష్మీపురంలోని అభ్యుదయ మహిళా జూనియర్, డిగ్రీ కాలేజిల్లో సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో విద్యార్థినులు సాంప్రదాయ వస్త్రధారణతో భోగిమంటలు వేసి, నృత్యాలు చేశారు. రంగవల్లులు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బి.శివరామకృష్ణ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ బి.రోహిణిదేవి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

**శ్రీ పూజిత పబ్లిక్ స్కూల్లో..**

స్థానిక పట్టాభిపురంలోని శ్రీపూజిత పబ్లిక్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఆవరణను మామిడాకులు, చెరుకుగడలు, అరటి స్థంబాలతో అలంకరించారు. బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. భోగిపళ్ల, గొబ్బిళ్ల, కోలాటం, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దులాట ప్రదర్శనలు ఆలరిం చాయి. సాంప్రదాయ నృత్య నాటిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యా ర్థుల తల్లులకు రంగవల్లులు, వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. కారక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ కంచర్ల పద్మావతి న్యాయ నిర్ణేతగా వ్యవహరించి, విజేతలకు బహుమతులు అందచేశారు.

**సుమేధా హైస్కూలో..**

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్లో మంగళవారం సంక్రాంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. భోగి మంటలతో, రంగవల్లులు, ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు అందర్నీ ఆకట్టుకుంది. హరిదాసు కీర్తనలు, గంగిరెద్దు విన్యాసాలు చిన్నారులు సాంప్రదాయ వస్త్రధారణతో అలరించారు. కార్యక్రమంలో సప్తర్షి ఆశ్రమ నిర్వాహకులు హైకోర్టు అడ్వకేట్ కె.విజయవిశ్వనాథ హాజరై భోగిమంటలు వెలిగించి, చిన్నారులకు భోగిపళ్ల పోసి వేడుకలు ప్రారంభించారు.కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.